అనుబంధము

REGISTERED No. 1118

విడిపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 27 } మద్రాసు 7-7-40 ఆదివారము MADRAS, SUNDAY JULY 7, 1940 { No. 92

ఫ్రెంచిదీవి దిగ్బంధన బ్రిటిషు ప్రకటన

"మన్రో" సిద్ధాంత వివరణము

కాంగ్రెసు వర్కింగు కమిటీ చర్చలు

సర్ సికిందరు హాజరగుట

మహాత్మునితో, కాంగ్రెసు అధ్యక్షునితో సంభాషణలు

కాంగ్రెసు నిర్ణయము జేయుటలో ఆలస్యము

న్యూఢిల్లీ, జూలై 7:—

కాంగ్రెసు వర్కింగు కమిటీ యీ ఉదయంగూడా రాజకీయపరిస్థితిని గూర్చి చర్చించెను. మరల మధ్యాహ్నం 2 గంటలకు సమావేశమగును.

సర్ సికిందరు హయతుఖాను (పంజాబు ప్రధాని) బిర్లాహౌసుకు యీ ఉదయం 10 గంటలకు వచ్చిరి. రాగానే వెంటనే వర్కింగుకమిటీ సమావేశమైన గదిలోనికి పోయిరి. అక్కడ గాంధిమహాత్ముడుగూడా ఉండెను. పదినిమిషాలలో వర్కింగుకమిటీ సభ్యులు వెడలిపోయిరి. సర్ సికిందరు హయతుఖాను, గాంధిమహాత్ముడు, మౌలానా అబుల్‌కలాం ఆజదుగారలు మాత్రం మిగిలిరి. వారి మధ్య సంభాషణలు యిప్పటిదాక (10-50) జరుగుతున్నవి.

కొంతసేపైన తరువాత గాంధిమహాత్ముడుగూడా ఆ గదిలోనుంచి వెళ్లిపోయెను. కాంగ్రెసు అధ్యక్షుడు మౌలానా అబుల్‌కలాం ఆజదు, సర్ సికిందరు హయతుఖాను మాత్రం యేకాంతంగా ఉండిరి. వారి సంభాషణలు 11-30 వరకు జరిగినవి.

పత్రికల ప్రతినిధులు సర్ సికిందరుగారిని పృచ్ఛజేస్తే పంజాబులో యీ మధ్య జరిగిన అరెస్టులను గురించి మౌలానా ఆజదుతో చర్చించుటకు వచ్చినట్టు, ఆ సంభాషణలు ముగిసినట్టు చెప్పిరి.

ఈ సాయంత్రం బయలుదేరి ఆయన పంజాబు వెళ్లుతున్నారు.

ఢిల్లీ, జూలై 6:—

"భారత కాంగ్రెసు కార్యసంఘసభను యీ వారంతో పూర్తిచేయడానికి యెంత ప్రయత్నించినా అది సాధ్యపడలేదు. రేపుసాయంకాలంతో పూర్తి అవుతుందేమో అనుకుంటాను" అని యీ వారం సాయంకాలం సభ ముగిసిన తరువాత మౌలానా అబుల్ కలాం ఆజదుగారు విలేఖరులతో చెప్పారు గాని మరి రెండురోజులు కూడా సభలు జరుగుతా యని కార్యసంఘసభ్యులలో కొందరు చెప్పారు.

గాంధిమహాత్ముడు యీవారం ఢిల్లీ నుంచి వార్ధా వెళ్లాలనుకున్నాడు గాని యీ ప్రయాణం మానుకున్నాడు.

నేటు జయనారాయణగారి సామానులను వైమనుకు పంపించారు. రైలు టికెట్టును కూడా కొన్నారు గాని బజాజుగారు కూడా ప్రయాణమును మానుకొన్నారు.

కార్యసంఘసభలో దేనిని గురించి చర్చ జరుగుతోంది-అని అడిగితే మౌలానా గారు జవాబు చెప్పలేదు రాజకీయ పరిస్థితులను గురించి చర్చ జరుగుతోందని మామూలుగా చెప్పేమాటనే యీవారంగూడా చెప్పారు.

ఇప్పటి ఢిల్లీలో ఎండవేడిమి చాలా అధికమయింది. త్వరగా ఢిల్లీనుంచి వెళ్లిపోవాలని అందరూ కోరుతూనే వున్నారు. కాని యీకారణం వల్ల సభను ఇటితో పూర్తిచేయడానికి కార్యసంఘంవారు రంగీకరించలేదు. అది సాధ్యం కాలేదు.

ఆసీగారు మహాత్మునితో మాట్లాడుట

భారత కాంగ్రెసు జేవనలిస్టు పార్టీ అధ్యక్షుడు ఎం ఎస్ ఆసీగారు యీవారం మధ్యాహ్నం రాజకీయ స్థితిని గురించి గాంధిమహాత్మునితో ఒకగంటసేపు మాట్లాడారు. ఆసీగారు రాటు తరువాత పండిత మదనమోహన మాలవ్యాగారితో చాలాసేపు మాట్లాడారు. ఆసీగారీవారం సాయంకాలం వార్ధానుంచి బయలుదేరుతారు.

(ఆ. ప్రే.)

ఆసీగారి సలహా

ఆసీగారు యీవారం ప్రొద్దున్న సిమ్లానుంచి ఢిల్లీ వచ్చారు. వెంటనే బిర్లాహౌసుకు వెళ్లి పండిత మదనమోహన మాలవ్యాగారితో చాలాసేపు మాట్లాడారు. ఈవారం పగలు 11 గంటలకు ఆసీగారు గాంధిమహాత్మునితో చాలాసేపు మాట్లాడారు. కొన్ని మరతులకు రాజప్రతినిధి అంగీకరిస్తే జాతీయప్రభుత్వాల నేర్పరచడానికి కాంగ్రెసువా రంగీకరించవలెను-తమ మరతులను భారతకాంగ్రెసు కార్యసంఘంవారు వెంటనే రాజప్రతినిధికి తెలియజేయవలెను" అని ఆసీగారు చాలా పట్టుదలతో మహాత్మునకు తెలియజేశారు.

కార్యసంఘ సభ్యులలో అభిప్రాయ భేదాలు

కాంగ్రెసు కార్యసంఘసభ్యులలో కొందరు వెంటనే సత్యాగ్రహమును ప్రారంభించవలెనని సభలో చెప్పారు. కాంగ్రెసువారి మరతులను దొరతనంవా రంగీకరిస్తే కాంగ్రెసువారు పెంటరులోను రాష్ట్రాలలోను జాతీయప్రభుత్వాల నేర్పరచవలెని మరికొందరు సభలో చెప్పారు. రాజప్రతినిధివద్దనుంచి లేక ఇండియామంత్రి వద్దనుంచి జవాబుకోసం కార్యసంఘంవారు నిరీక్షిస్తున్నారని అసోసియేటెడ్ ప్రెసువారు పంపిన వార్త నిజ కాదు. ముందు జరగవలసిన పని నిర్ణయించడానికి ముందుగా ప్రతిరాష్ట్రంలోను స్థితిగతులను సరిగా తెలుసుకోవడం అవసరం కనక దానిని గురించి కార్యసంఘంవారు సావకాశంగా చర్చిస్తున్నారు. ఇదే ఆలస్యానికి కారణం.

చర్చించబడుతూవున్న విషయాలు

రాంఘడు కాంగ్రెసు మహాసభవారు గాంధిమహాత్ముని కాంగ్రెసు ప్రధాన నాయకునిగా యెన్నుకొన్నారు. కాని వార్ధాలో భారతకాంగ్రెసు కార్యసంఘసభలో ఆహింసను గురించి కార్యసంఘంవారికిన్నీ మహాత్మునకున్న అభిప్రాయభేదం కలిగినందున, మహాత్ము డిప్పుడు కాంగ్రెసుకు నాయకత్వం వహించడానికి అంగీకరిస్తాడా? ప్రపంచంలోను దేశంలోను పరిస్థితులు ప్రతిదినం మారిపోతున్నాయి. ఇటువంటిసమయంలో కాంగ్రెసువారు ప్రజలపక్షం వహించవలెను. ప్రజలలో ఖంగారు కలగకుండా చేయవలెను.

దేశంలో శాంతిని నెలకొల్పడం విషయంలోను విదేశీయులెవరయినా యుద్ధానికి వస్తే వారిని పారదోలడం విషయములోను కాంగ్రెసువారు యావత్తు బాధ్యతను వహించి అన్నిటికీ ఆయత్తమయిన సర్వసిద్ధంగా వుండవలెను. కాంగ్రెసు వలంటీరు దళాల నేర్పరచవలెను. ప్రభుత్వంతో సంబంధంలేకుండా దేశంలో యేర్పడుతూవున్న యితర వలంటీరు దళాలకు కాంగ్రెసు వలంటీరు దళానికి వుండవలసిన సంబంధమును కాంగ్రెసు కార్యసంఘంవారు నిర్ణయించవలెను. వీటి నన్నిటినిగురించి కార్యసంఘంవారు సాకల్యంగా చర్చిస్తున్నారు. రేపటితో కార్యసంఘసభలు పూర్తి అవుతాయని తెలిసింది.

తీర్మానం యేలాగు వుంటుంది?

ఈవారం మధ్యాహ్నం మళ్లీ భారతకాంగ్రెస్ కార్యసంఘసభ 5 గంటలనేపు జరిగింది.

ఈవారం కూడా సభ ముగియలేదు. కాని మేము రాజప్రతినిధి లేఖకోసమో లేక ఇండియా మంత్రి లేఖకోసమో ఎదురుచూస్తున్నామని నిన్న అసోసియేటెడ్ ప్రెసువారు పంపినవార్త నిరాధారమైనది - అని యీవారం సాయంకాలం సభ ముగిసిన తరువాత మౌలానాఅబుల్‌కలాంఆజదుగారు విలేఖరులతో చెప్పారు.

హరిజన పత్రికలో వెలువడిన గాంధిమహాత్ముని వ్యాసంలోని సంగతుల ననుసరించే కార్యసంఘంవారు తీర్మానమును సిద్ధపరచినట్లు తెలిసింది. కాంగ్రెసువారు రాజప్రతినిధికార్యసంఘంలో సభ్యులుగా వుండడానికిన్ని యుద్ధ సహాయకసంఘాలలోను దొరతనంవారి సివిలుగార్డు దళాలలోను చేరడానికి కార్యసంఘంవా రను మతినియ్యగు. జూనుసెల 29 వ తేదీ హరిజన పత్రికలో వెలువడిన గాంధిమహాత్ముని వ్యాసము ప్రతులు సభ్యులందరివద్ద వున్నాయి. ఈవ్యాసంలోని విషయాలను గురించే యీనెల 8 వ తేదీ నుంచిన్నీ కార్యసంఘసభ్యులు చర్చిస్తూ వున్నారు.

ముందు జరగవలసిన పని

ముందు జరగవలసిన పనిని గురించి సభ్యులలో అభిప్రాయభేదాలు కలిగాయి. ఈ నెలాఖరున పూనాలో భారతకాంగ్రెసు సంఘసభ జరుగుతుంది. అప్పటివరకూ ముందు జరుగవలసిన పని కార్యసంఘంవారు నిశ్చయించరని తెలిసింది. గాంధిమహాత్ముడే యిటుపైకూడా నాయకత్వమును వహించవలెనని అందరూ కోరుతున్నారు. ఈ విషయంలో గాంధిమహాత్ముని ఒప్పించడానికి అందరూ ప్రయత్నిస్తూవున్నారు. అహింసా సిద్ధాంతము విషయంలో తనకూ కార్యసంఘంవారికీ కలిగిన అభిప్రాయభేదమును గురించి పునాలో భారతకాంగ్రెసు సంఘసభలో మహాత్ముడు వుపన్యసిస్తాడని తెలిసింది. (యు. ప్రె.)

మార్టినిక్ దీవి

—(*)—

దిగ్బంధన లేదు

బ్రిటిషు అధికారుల ప్రకటన

అమెరికను నౌకాదళం అన్వేషణకు బయలుదేరుట

లండను, జూలై 6:—

అమెరికాఖండ ప్రాంతాలలోనున్న మార్టినిక్ అను పరాసుదీవివద్దకు బ్రిటిషుప్రభుత్వం వారు తమ నౌకాదళాన్ని పంపి దిగ్బంధంచేయించినవారనువార్తలు నిరాధారమైనవని రూటరు విలేఖరికి తెలుపబడెను.

మార్టినిక్ దీవిలో కొన్ని విమానము లున్నవని వానిని జర్మనీచేతులలో పడకుండజేయు నుద్దేశముతో, బ్రిటిషు నావికాదళం, ఆదీవికి కాపలావేసి దిగ్బంధన చేయుచున్నదని వాషింగటను నందలి పరాసువారనుచున్నారు.

దిగ్బంధనవరకు ఇట్లే నవరంలేకుండానే, బ్రిటిషునౌకాదళ మీకార్యమును సాధించుకొనగలదనీ, అట్టి దిగ్బంధన మేమీ జరుగుటలేదనీ, బ్రిటిషు అధికారులు రూఢిగా తెలియజేశారు.

కాక్టెలు హాల్లుగారు నేడు పత్రికా విలేఖరులతో మాటలాడుచు, మార్టినిక్‌ను బ్రిటిషు నౌకాదళం దిగ్బంధం చేయుచున్నదనువార్త ఎంతవరకు నిజమనువిషయమును గురించి అమెరికారాష్ట్రాలన్నీగూడ కలసి, విచారణచేయుచున్నవని తెలియజేశారు.

ఇట్టి దిగ్బంధనవార్తలు తమకేమీ రాలేదని వాషింగ్టనునందలి ఆంగ్ల పరాసు రాయబారవర్గములు దెలుపుచున్నది.

యుద్ధప్రారంభపుతొలిరోజులనుండికూడ బ్రిటిషు యుద్ధనౌకలు వెస్టుఇండీసుదీవుల ప్రాంతములో తిరుగుచున్నవనిమాత్రం ఒక బ్రిటిషు అధికారి చెప్పెను.

అమెరికనునౌకల అన్వేషణ

బ్రిటిషుయుద్ధనౌకలు మార్టినిక్‌దీవిపై దిగ్బంధన జరుపుచున్నవనువార్త ఎంతవరకు నిజమో కనిపెట్టుటకుగాను, అమెరికా తాటస్థ్యరక్షణ దళమునకు సంబంధించిన అయిదు డిస్ట్రాయరు నౌకలు మార్టినిక్‌నకు జనియున్నవి.

బ్రిటిషు నార్వేనౌకలకు హెచ్చరిక

న్యూయార్కు, జూలై 6:—

పరాసు వెస్టుఇండీసురేవులకు వెళ్లవలదని బ్రిటిషు నౌకాదళశాఖవారు, బ్రిటిషు నార్వేజియనునౌకలను హెచ్చరించిరి. అందుచే తమ నౌకలు మార్టినిక్‌నకు ఇరువరపరాసుదీవులు రేవులకు వెళ్లుటలేదని బ్రిటిషు కెనడియను నౌకావర్తక సంఘములు ప్రకటించెను. (రూటరు)

జర్మను విమానఫ్యాక్టరీపై బాంబులు

బ్రిటిషు విమానముల పగటిదాడి

డచ్చి విమానాశ్రయములపై బాంబులు

(రూటరు)

లండను, జూలై 6:—

ఇవాళ రాత్రి విమాన మంత్రివర్గమువారు చేసిన వార్తాప్రకటనలో ఇట్లు తెలుపబడినది:—

"నిన్న బ్రిటిషు బాంబర్లు పగటిపూట నాదీచేపానులో నున్న జర్మను విమాన కర్మాగారము పైనను, వాల్‌హేవెను, ఫ్లషింగులోని డచ్చి విమానాశ్రయములపైనను దాడి తీసినవి. మన విమానములు రెండు కనబడుటలేదు. నిన్న రాత్రి కోలు, విల్హెల్మ్స్ హేవెనులోని డాకులపై తిరిగి మన విమానములు అనేక బాంబులను వేసినవి. కీలులో డాకులపైనను, నిర్మాణస్థానములపైనను, విల్హెల్మ్స్ హేవెనులో నౌకాదళ సామగ్రిగొట్లపైనను అనేక బాంబులు పడినవి. కక్సు హేవెను, హాంబర్గులోని డాకులపైన గూడా బాంబులు వేయబడినవి. అనేక మంటలు రేగినవి. కలోనులో రైన్ జ్యేష్ఠ బాంబు. వేయబడినది షిపోలు, టెక్సెలు దగ్గర డచ్చి విమానాశ్రయములపైన గూడ జెబ్బతీయబడింది. మన విమానము ఒకటి కనబడుటలేదు."

తూర్పుఆఫ్రికాలో నిర్బంధ సైనికసేవ

డారెస్సలాం, జూలై 6:—

తూర్పుఆఫ్రికాయందలి బ్రిటిషుపాలనలో బ్రిటిషు రక్షితపాలనలోను, 18-45 సంll వయస్సుగల వారందరకు నిర్బంధసైనికసేవను విధించుటకు 16-వ తేదీన శాసనసభలో కొనసట్టు ప్రవేశపెట్టబడెను. (రూటరు)

చైనా కృతనిశ్చయం

జపాను సేనలు పోవువరకు ప్రతిఘటన సాగుతుంది

చాంగ్ కైషేక్ నేనాని ప్రకటన

రష్యా-అమెరికాలకు విజ్ఞప్తి

చుంకింగు, జూలై 6:—

"జపాను తన గురాక్రమణ విధానాన్ని సంపూర్ణంగా వదలివేసి, చైనీయుల భూమినుండి తన సైన్యాలను ఉపసంహరించుకొనేవరకు, చైనీయుల ప్రతిఘటన సాగుతూనే వుంటుంది."

చైనా-జపాను యుద్ధం ప్రారంభముయొక్క తృతీయ వార్షికోత్సవ సందర్భంలో, చాంగ్ కైషేకు నేనాని ప్రజల నుద్బోధించుచు పైవిధంగా హెచ్చరించారు.

జపాను, చైనాను సులభంగా ఆక్రమించకలభించా లనుకున్నది. కాని, చైనీయుల త్యాగం, కృతనిశ్చయం, సంఘీభావం. జపాను ఆశలను భగ్నమొనర్చినవి. చైనాతో యుద్ధం పెట్టుకొనుటవలన జపాను ఇంచుమించు పూర్తిగా అలసి కూలిపోయే స్థితికి వచ్చింది.

ఈసమయంలో చైనాకు సర్వవిధములా పూర్తిగా సహాయంచేయుట, సోవియటు రష్యాకు, సంయుక్తరాష్ట్రీయులకు విధ్యుక్తధర్మం. ఈవిషయంలో ఏమాత్రం ఉపేక్షించినా, సంకోచించినా చాలా ప్రమాదం సంభవించును. ముక్డెన్ పట్టణమున ఇద్దివరకు సంభవించిన సంఘటనలలో ఉపేక్షించి యూరకొనబట్టే, ప్రపంచములో కేడీ అల్లకల్లోల పరిస్థితులు సంభవించినవి.

చాంగ్ కైషేకుగారు ముగించుచు, ప్రతిదేశముయొక్క స్వాతంత్ర్యమును సంరక్షించుటకొరకుగాను బలవత్తరమైన అంతర్జాతీయ సంస్థనొకదాని నేర్పరుచుకొనుట ఉత్తమమని ప్రకటించిరి. (రూటరు)

టర్కీపై నాజీ ఆరోపణలు

సోవియటుతో మిత్రభేదం కల్పించుటకా

అంకారా, జూలై 6:—

మూసె యెనుమకులకు ప్రసిద్ధిగాంచిన సోవియటు రేవు పట్టణమగు బాకూ నగరముపైకి విమానములను పంపి బాంబులువేసి నిధిలపరచుటకుగాను టర్కీమీదుగా వెళ్లుటకు పరాసు విమానములకు అనుమతి నొసగవలెనని, అంకారాలోని పరాసు రాయబారి టర్కీ ప్రభుత్వమువారిని కోరియుండెనని జర్మనులు యిటీవల ప్రకటించిన "వైటుబుక్క"నందు గానింపబడిన ఆరోపణలు—టర్కీలో చాల ఆగ్రహమును రోషమును కలుగజేసెను. గామిన్ నేనాని వ్రాసినపత్రములవలన పై విషయములు బయల్పడెననియు, అని ఫ్రాంసులో ఒక రైల్వే పెట్టెయందు కన్పించెనని జర్మను అధికారులు తమ పుస్తకంలో తెలియజేసిరి

ఈ యారోపణలను టర్కీ పత్రికలు తీవ్రముగ ఖండించుచు రోషపూరితముగ వ్రాయుచు, ఇంతకంటె సిగ్గుమాలిన అబద్ధాలుండవనీ, టర్కీకి-రష్యాకు గల అన్యోన్యభావమును చెడగొట్టు దురుద్దేశముతో నాజీలీ విధమైన అసత్య ప్రచారాన్ని సాగించుచున్నారని నిరసించుచున్నవి. (రూటరు)

బ్రిటిషుప్రభుత్వం అమెరికాలో ఆయుధముల కొనుచుండుట

లండను, జూలై 6:—

బ్రిటిషు ప్రభుత్వంవా రిటీవల క్రొత్తగా—చాల మందుగుండు సామానుకొరకు - కెనడా, సంయుక్తరాష్ట్రీయుల ప్రభుత్వములద్వారా ఆర్డరు నొసగితిమనియు, వీనిఖరీదు కొన్ని కోట్ల పౌనులగునియు ఇంత పెద్దఆర్డరు ఇదివర కిచ్చియుండలేదనియు ప్రచురణశాఖామంత్రి ప్రకటించెను.

కెనాడాలో కలూశాల విద్యార్థులకు సైనికశిక్షణ

లండను, జూలై 6:—

కెనడాలో, కలూశాలలో చదువు విద్యార్థులందరకును గూడ నిర్బంధసైనికశిక్షణ విధానము అమలు జరుపబడును.

ఆసియా ఐరోపాలకు మన్రో సిద్ధాంతం

అమెరికా అధ్యక్షుని సూచన

పరాజితప్రభుత్వపాలిత రాష్ట్రాల భవిష్యత్తు

నిర్ణయించే అధికారం ఎవరిది?

హైడ్‌పార్కు, న్యూయార్కు జూలై 7:—

యుద్ధంలో పరాజయమందిన దేశాలక్రింద ప్రస్తుతమున్న ప్రాంతాలస్థితి ముందు ముందు యేమికావలెను అనువిషయ మునుగురించి, ఫ్రైఫెను ఎర్లీగారు నేడు పత్రికావిలేఖరులతో మాటలాడుచు, ఈ సందర్భంలో ఐరోపాఖండము, ఆసియాఖండములగూడ మన్రోసిద్ధాంతమును అనుసరించుట మంచిపద్ధతియని ప్రకటించారు.

ఫ్రైఫెన్ ఎర్లీగారు, రూజువెల్టు అధ్యక్షుని కార్యదర్శి. తా నిట్లా చెప్పడంలో అధ్యక్షుని అభిప్రాయాలనే వెల్లడిచేస్తున్నానని తెలియజేశాడు. రూజువెల్టు అధ్యక్షుడు మన్రోసిద్ధాంతముయొక్క వ్యాప్తిగురించి జర్మనీకి తనకు జరిగిన ఉత్తర ప్రత్యుత్తరములవిషయమై విశేషంగ కార్యదర్శి యగు కార్డెలువాల్లుగారితో దీర్ఘంగా సంప్రదించినమీమట్టకు ఈ ప్రకటన జరిగినది.

పైసూచనను వివరించుచు ఎర్లీగా రీవిధంగా అన్నారు. ఐరోపాఖండములోని వివిధజాతుల వారు, ఆసియాఖండంలోని వివిధజాతులవారు అమెరికాఖండంలోని వివిధజాతులవారు, తమతమ ఖండములలో సమావేశమై, తమ ప్రాంతములలో నున్న పరాజిత రాష్ట్రీయుల తాలూకు పరిపాలిత దేశముల స్థితి ఇకమీద ఎట్లా వుండవలెను అనే విషయమును తమలో బాగు నిశ్చయించుకొనవలెను. అంతే గాని, ఆ విషయమై నిర్ణయమును, విజయవంతమైన ప్రభుత్వానికి వదలివేయరాదని రూజువెల్టు అధ్యక్షుని అభిప్రాయం.

సంయుక్త రాష్ట్రీ ప్రభుత్వంవారు, మన్రోసిద్ధాంతాన్ని ఇకమీద గూడ అమలు జరుపుచుండ గలరని కార్డెలు హల్లుగారు గానించిన ప్రకటనను ఎర్లీగారు బలపరచుచు, పశ్చిమార్ధగోళంలో వుండే బ్రిటిషు వలసదేశాలను గాని, హాలండు వలసదేశాలను గాని తాము లాగుకొనుటకు సంయుక్త రాష్ట్రము లేమాత్రమును ప్రయత్నింపవని తెలుపుచు, ఆ ప్రాంతాలను జర్మనీ లాగుకొనవలె నని ప్రయత్నిస్తే మాత్రం అంగీకరింప మన్నారు. జర్మనీ ఆ విధంగా లాగుకొనడానికి ప్రయత్నిస్తే, ఆ ప్రాంతాల విషయమును--అమెరికాఖండరాష్ట్రము లన్నిటి యెదుటవుంచి—వానిని మాండేటరీప్రాంతాలుగా ఎవరికైనా అప్పగించుటయో, లేక, తిరిగి వానిని ప్రస్తుత యజమానులకు అప్పగించు అవకాశము వచ్చువరకును, ధర్మకర్తృత్వం వహించి పరిపాలించుటయో నిర్ణయింపవలసిన దని కోరుతారు.

ఐరోపాలోగాని, ఆసియా ఖండంలోగాని, జేశముల పంపకము విషయములో జోక్యము కలిగించుటానే యుద్దేశము తమకేమీలేదని రూజువెల్టుగారు స్పష్టముగా తెలియజేస్తున్నారు. పశ్చిమార్ధ గోళానికి వర్తించుచున్నట్లే మన్రోసిద్ధాంతం ఐరోపాఖండానికి ఆసియాఖండానికి గూడా అమలుజరగాలని రూజువెల్టుగారి యుద్దేశం, వారిశారీ. ఉదాహరణకు పరాసు ఇండోచైనాను తీసుకోండి. దీనినిగురించి ఆసియాఖండజాతులన్నీ సమావేశమై దానిభవిష్యత్తును గురించి నిర్ణయించాలని రూజువెల్టుగారి ఉద్దేశం. అట్లాగే ఐరోపా ప్రాంతాల గురించి ఐరోపాజాతులు, అమెరికా ప్రాంతాలను గురించి అమెరికాజాతులు తమతమఖండాలలో నున్న, జర్మనీచే పరాజితములైన ప్రభుత్వపాలిత ప్రాంతాలను గురించి నిర్ణయించాలి

సంయుక్తరాష్ట్రీ ప్రభుత్వం ఐరోపా ఖండ వ్యవహారాలలో జోక్యం కలిగించుకొనవంతవరకు మాత్రమే అమెరికనులు మన్రోసిద్ధాంతాన్ని మన్నించవలెనని కోరగలరని జర్మనీ యొసగిన సమాధానాన్ని గురించి ప్రశ్నింపగా, ఎర్లీగారు సమాధానమొసగుచు, తాము దేశాలను ఒకరిపరివాల క్రిందనుండి మరియొకరి పరిపాలనకు మార్చుటను సంబంధించిన విషయముల గురించి మాత్రమే మాటలాడుచుంటిననియు జర్మనీ యొసగిన ప్రత్యుత్తరంలో రాజకీయమైన జోక్యముల గురించి చర్చింపబడెననియు నుడివిరి. అనగా, మన్రోసిద్ధాంతముయొక్క అర్థమును గురించి జర్మనీకి సంయుక్తరాష్ట్రీయులకు, ఏకీభావం కుదరలేదని తెలిసెను.

పిట్మన్‌గారి అభిప్రాయం

వాషింగ్టన్, జూలై 7:—

సెనెటరు పిట్మన్‌గారు ప్రసంగించుచు, మన్రోసిద్ధాంతాన్ని జర్మనీ ఆక్షేపించుటకు ఏ విధమును కారణము గన్పించలేదని పల్కిరి.

ఐరోపా వ్యవహారాలలో అమెరికా జోక్యం గల్గించుకొనుచున్నదని జర్మనుసమాధానంలో ధ్వని కన్పించుచున్నది. ముందుముందెట్లైనా, అమెరికనుల మన్రోసిద్ధాంతాన్ని ఉల్లంఘించుటకు సెనెటరు నుపయోగించుకొనుటకీ యారోపణ కారణంపబడియుండవచ్చును. అంతే గాని, ఆయారోపణ కేవిధమగు ఆధారమును లేదు-అని పిట్మన్‌గారు పత్రికావిలేఖరులకు సమాధానమిచ్చారు. (రూటరు)

* * *

మన్రోసిద్ధాంతం

ఒక ప్రాంతము వ్యవహారాలలో మరియొక ప్రాంతమువారు జోక్యము కలుగజేసుకొనరాదని, మరియొక ప్రాంతమువారొచ్చి ఆక్రమించరాదని మన్రోసిద్ధాంతానికి మూలసూత్రాలు 1820 లో అమెరికా ఖండాల సందర్భంలో, సంయుక్త రాష్ట్రీ ప్రభుత్వ అధ్యక్షుడు మన్రోగారు ఈ సిద్ధాంతాన్ని ప్రకటించారు. ఇతర ఖండాలజాతులవారుబచ్చి అమెరికా ఖండములందలి ప్రాంతాలను యెదిర్చి అచట తమ రాజ్యం స్థాపించుకొనడానికి ఉద్యమింపరాదని అట్టి మార్పులను సంయుక్తరాష్ట్రీయు లంగీకరింపవని మన్రోగారపుడు ప్రకటించారు.)

హిట్లరు పునరాగమనం

బర్లినులో గొప్ప స్వాగతం

నగరమునం దలంకారములు

బర్లిను, జూలై 6:—

హిట్లరునే తన ప్రధాన యుద్ధకార్యాలయము నుండి నేడు ఇచటకు తిరిగివచ్చెను. నాజీప్రజలు తండోపతండముగా వచ్చి, ప్రభుత్వ కార్యాలయ సమీపమున జేరిరి. విజయధ్వానములు గావించిరి. హిట్లరంతట, మేడవసారాలోనికి వచ్చి ప్రజలకు దర్శనమొసగి వారి అభివాదములు స్వీకరించెను.

హిట్లరు గన్పించినవెంటనే ప్రజలు "వెడలెదము గాక ఆంగ్లదేశంబుపైకి" అను గీతమును పాడిరి.

హిట్లరుతో, గోరింగు, రిబన్‌ట్రాపు, జనరల్ వాన్‌బ్రాటిచ్, అడ్మిరల్ రేడర్ మొదలగు నాయకులు గూడ నుండిరి.

హిట్లర్, మధ్యాహ్నము రెండుగంటలగాయతు అన్ హోల్టరు రైలుస్టేషనునందు దిగి అచ్చట నుండి మోటారుకారులో ప్రభుత్వ కార్యాలయమున కరుదెంచెను. అతను వచ్చిన వీధులయం దిరువైపుక్కలయందును రక్షకభటులు కాపలా యుంచబడిరి. అంతకు పూర్వం, అధికారులు రేడియోలో హిట్లరు వచ్చునమవార్తను ప్రకటించుచు హిట్లరుమోటారుబండి వీధులలో పోవునపుడు దానిపై పువ్వులు విసరరాదనియు, పువ్వులచ్చములు సమర్పింపదలచినవారు, హిట్లరు బండి రాకపూర్వమే రోడ్డుమీద నుంచవలెననియు ప్రకటించిరి.

నగర వీధులన్నిటియందును పెద్ద పెద్ద శ్వేత స్తంభములు నిర్మింపబడెను. వానినుండి బంగారు రిబ్బనులతో కట్టబడిన పువ్వు తోరణములతో వీధులన్నియు అలంకరింపబడెను. బిర్చిలితాడుల్లతోరణములతో నగరము దలి గృహములన్నియు అలంకరింపబడెను.

ఇటలీ, జర్మనీ విదేశాంగ మంత్రులు

మాస్కో ప్రయాణం?

బుడాపెస్టు, జూలై 6:—

ఇటలీ విదేశాంగ మంత్రియగు కౌంటు కియానోగారు బర్లిను వెడుచున్నాడనియు, అచటనుండి రిబ్బన్‌ట్రాపుగారితో కలసి, మరియొక ప్రధానమగు రాజధానికి ప్రయాణ మొనర్పునని యు ఇచటకు వచ్చినవార్త. ఇచట ప్రజలలో చాల ఔత్సుక్యమును కలుగజేయుచున్నది. మరియొక రాజధాని అనగా "మాస్కో" యే యని అనుకొనుచున్నారు. (రూటరు)

ఫ్రాన్సు నావలలోని ఆయుధపరికరములు

యుద్ధవిరామపు టొడంబడిక పరతులు రద్దుచేయ ఇటలీ అంగీకరించుట

ఫ్రాన్సు మంత్రివర్గపునిర్ణయము లండను చేరలేదు

విచి, జులయి 6:—

ఓరాను ప్రాంతమున జరిగినసంఘటనము ఫలితముగ ఫ్రాన్సు యుద్ధనావలలోని ఆయుధపరికరములను తీసివేయవలయునను యుద్ధ విరామపు టొడంబడికపరతులను రద్దుచేయ ఇటలీ ప్రభుత్వమువారు అంగీకరించినట్లు హావాస్ ఏజెన్సివార్త ప్రకటింపబడినది. ఫ్రాన్సున కిట్టిసౌకర్య మొసగ జర్మనిప్రభుత్వము అంగీకరించినట్లు నిన్నటిదిన మొకవార్త ప్రకటింపబడెను మన్యధరాసముద్రమునకు సంబంధించిన వ్యవహారములందు స్వతంత్రముగ నిర్ణయము గావించుకొను అధికారమును ఇటలీకి జర్మని యొసగియుండుటచే, రెండు ప్రభుత్వములు వేరు వేరుగ ఇట్టినిర్ణయమును గావించుట నిరసి ఊహింపబడుచున్నది. ఆయుధ పరికరములను తీసివేయవలయుననువరకు యుద్ధ నావలవిషయమునే గాక ఫ్రాన్సు విమానముల విషయమునకూడ రద్దుచేయబడునని తెలియుచున్నది.

బ్రిటను గౌరవచిహ్నములను ధరింపకూడదు

విచి, జూలై 6:—

సమగ్రమగు ఆయుధపరికరములలోని ఫ్రాన్సు యుద్ధనావలను బ్రిటిష్ నావలు ఎదిరించినందున, ఫ్రాన్సు నావికాధికారులు బ్రిటను బసగిన గౌరవచిహ్నముల నికమీద ధరింపకూడదని ఫ్రాన్సు నావికశాఖవారొక ఉత్తరువును ప్రకటించిరి.

ఫ్రాన్సు నావికాధికారిపై నేరారోపణ

ఫ్రాన్సు నావిక వైమానికశాఖల ప్రధానాధికారి వైస్ అడ్మిరలు ముసీలియూపై నేరారోపణ మొనర్చి విచారణ ప్రారంభింప ప్రభుత్వము వారు తీర్మానించుకొనినట్లు ఫ్రాన్సు నావికశాఖవారొక ప్రకటన గావించిరి. ముసీలియారుగారు బ్రిటను పక్షమున చేరి, తన ఉద్యోగధర్మములకు విరుద్ధముగ ప్రవర్తించినందులకు యుద్ధకాలమునందే వీరు ఉద్యోగమునుండి తొలగింపబడిరి.

ఫ్రాన్సు సందేశము లండను చేరలేదు

లండను, జూలై 6:—

బ్రిటనుతో రాజకీయసంబంధములను త్రెంచుకొన ఫ్రాన్సు ప్రభుత్వము తీర్మానించుకొనినట్లు నిన్నటిదినము ఫ్రాన్సు ప్రభుత్వ స్థానమగు విచి నుండి కొన్నివార్తలు వచ్చినవి. కాని ఇంతవరకు ఈ విషయమై అధికారరీత్యా ఎట్టి సందేశము తమకు పంపబడలేదని బ్రిటిష్ ప్రభుత్వాధికారులు లండనులో ఫ్రాన్సు రాయబారి కార్యాలయమోద్యోగులు తెలుపుచున్నారు. కాని ప్రస్తుతము ఫ్రాన్సు ప్రభుత్వస్థానమునుండి లండనకు తంతివార్తలు చేరుటకే కనీసము 24 గంటల కాలము పట్టుచుండుటచే ఫ్రాన్సు ప్రభుత్వము సందేశమును పంపియుండవచ్చు ననియు, ఈ సందేశ మింకను లండను చేరలేదనియు ఊహింపబడుచున్నది.

అమెరికా ప్రముఖుని ప్రకటన

న్యూయార్కు, జూలై 5:—

ఫ్రాన్సుప్రభుత్వము బ్రిటకులో రాజకీయ సంబంధములను త్రెంచుకొనుచున్నదను వార్తపై రాజకీయములందు నిపుణుడగు రేమాండుగ్రాంస్వింగుగారు యీక్రింది అభిప్రాయమును ప్రకటించిరి:—

ఫ్రాన్సుప్రజలుగాని, ఫ్రాన్సుపార్లమెంటుగాని, పార్లమెంటు నియమించిన మంత్రివర్గముగాని ఈనిర్ణయమును గావింపలేదని నుర్తెరగవలెను. ఫ్రాన్సు పార్లమెంటు విశ్వాసమును పొందక అధికారమును చలాయించుచున్న అల్పసంఖ్యాకులు ఈ నిర్ణయము గావించిరి. ఫ్రాన్సు ప్రజాభిప్రాయము వ్యక్తమగుటకు అవకాశ మేయుండిన ఫ్రాన్సునేలను ఒకిపోయినిమ్మట తమ కాలనీలనుండి యుద్ధమును ఫ్రాన్సుప్రభుత్వము సాగించియుండెడిది.

ఆస్ట్రేలియా ప్రధాని ప్రకటన

సిడ్నీ, జూలై 6 —

ఆస్ట్రేలియాప్రధాని మెంజిస్ గారీక్రింది ప్రకటన గావించి:—ఫ్రాన్సు యుద్ధనావలు శత్రువులవశ మగుచుండ బ్రిటను నావికశాఖవారు చేతులు కట్టుకొని చూచుచుండుట కేవలము అసంభవము. ఈ స్వాతంత్ర్యయుద్ధమున బ్రిటను పరాజయము పొందుటకన్న నిరపరాధులగు కొందరి మరణము వాంఛనీయమైనదే.

దేశరక్షణ చట్టంక్రింద చర్యలు

కలకత్తా ట్రాంవేవర్కరుల సంఘకార్యదర్శిని అరెస్టు చేయుట

కలకత్తా, జూలై 6 —

కలకత్తా ట్రాంవే వర్కరులసంఘం ప్రధాన కార్యదర్శి మహమ్మదు యిస్మాయిలుగారు కలకత్తాలో వుండగూడదని ఆధికారులు యిదివరకు నోటీసు యిచ్చారు. ఇస్మాయిలుగారు డక్కాలో వుంటున్నారు. నిన్నను డక్కాలో యితనిని అరెస్టుచేసి, డక్కా సెంట్రలు జయిలులో వుంచారు (ఆ. ప్రె)

బ్రిటనుపై జర్మను విమానదాడి

శత్రువిమానములకు నష్టము

కొన్నికూల్చబడుట, కొన్నితరిమివేయబడుట, కొద్దిమందికి గాయములగుట

లండను, జూలై 6:—

ఇవాళ ఉదయం 8 ఘంటల తర్వాత దక్షిణ కోస్తా ప్రాంతమున రెండు హెంకెలు 111 లను మోచిన సంగతి విమానమంత్రివర్గం వార్తా ప్రకటనలో తెలుపబడినది. 11 వేల అడుగులఎత్తు మేఘాలలోనికి వెళ్లుతూ, బయటకువస్తూ ఆ హెంకెలులు దాగుడుమూతి లాడుచుండగా కనబడినవి. వాటిని బ్రిటిషు స్పిట్‌ఫైర్ పోరాట విమానములు వెంటాడినవి. ఒకదానితో పరుగెత్తుచూ జరిపిన పోరాటములో ఆజర్మను విమానము కనబడకుండ పోయినది. ఆతర్వాత ఒక బ్రిటిషు పోరాట విమానము ముక్కుకు తగులతూ బాంబులు మెరుస్తూ పడినవి. పైకిజూచి, దానిపైలటు సోయైనస్థానమునకు ఎగిరి రెండవమారు ఫిరంగులను ప్రేల్చెను. హెంకెలు విమానము ప్రక్కకు వంగి, మేఘాలలో మాయమైపోయెను. రెండవ హెంకెపై అనేక ఫిరంగిగుండ్లు నుప్పించిన తర్వాత, అది సముద్రములోనికి దూకుటను బ్రిటిషు విమానపైలటు చూచెను.

37 శత్రువిమానముల నష్టము

స్కాట్లాండుతూర్పుభాగము ఇంగ్లాండునైరుతి భాగమున శత్రువిమానములు కనబడినవని అధికార వార్త వచ్చినది. యివాళ మరొక శత్రువిమానమును కూల్చుటతో చేరి బ్రిటనుమీద పెద్దయెత్తున దాడులు ప్రారంభమైన తర్వాత మొత్తం 37 శత్రువిమానములు కూల్చబడినవి.

అనేకమందికి గాయములు

ఇవాళ మధ్యాహ్నము స్కాట్లాండు తూర్పుకోస్తాదాటి వచ్చిన శత్రువిమానము బ్రిటిషు పోరాటములచే కొట్టి సముద్రములోనికి కూల్చబడినదని విమాన మంత్రివర్గ ప్రకటన తెలుపుచున్నది.

ఇంగ్లాండు నైరుతిభాగమున యివాళ పట్టపగలు ఒక్కటే శత్రువిమానము ఒక్క బాంబును వేసినది. ఒక చిన్నయిల్లు కూలిపోయినది. మరి రెంటికి నష్టము కలిగినది. అనేకమందికి గాయములైనవని అనుకొంటున్నారు.

రెండు శత్రువిమానాలు పారిపోవుట

నాజీ బాంబర్లను బ్రిటిషు విమానములు యెత్తివడిగా ఎదుర్కొనుచున్నవో మరి కొంత సాక్ష్యము స్కాట్లాండు ఆగ్నేయకోస్తానుండి వచ్చుచున్నది అక్కడ యివాళ ఉదయం రెండు శత్రు బాంబర్లు కనపడినవి. తక్షణమే సర్చిలైట్లు ప్రయోగింపబడినవి. అనేక స్పిట్‌ఫైరు విమానములు శత్రువుతో తలపడినవి. ఒక శత్రువిమానము కుంటుపడినదని అనుకొంటున్నారు. గాని రెండును వడివడిగా సముద్రము వైపుకు పారిపోయినవి. బాంబులు వేయలేదు.

దక్షిణ డెవనుపై బాంబులు

ఇవాళ దక్షిణ డెవనులో ఒక పట్టణముపై అనేక శత్రువిమానములు ఎగిరినవని సాధికారముగ తెలుపబడినది పెద్దపేలుడు బాంబువల్ల కొంత జనప్రమాదము కలిగినది. మన పోరాట విమానములు, విమాన ధ్వంసక ఫిరంగులు శత్రువు నెదుర్కొని, వాటిని తరిమివేసినవి.

ఒక స్త్రీ మరణించుట

పై దాడిలో రెండు బగవు బాంబులు పడుటవల్ల ఒక స్త్రీ మరణించినది. ఒక కుంటివానితో సహా అనేకమందికి గాయములైనవని తెలుస్తున్నది. ఆ బాంబులవల్ల ఒకరస్తాలో అయిదు ఇండ్లు కూలిపోయినవి.

దక్షిణకోస్తాలో కొందరు హతులగుట

మధ్యాహ్నము తర్వాత శత్రువిమానములు దక్షిణకోస్తాదాటి కొన్నిబాంబులు వేసినవి. జనప్రమాదము తక్కువకాని అందులో కొద్దిమంది హతులైరని విమానమంత్రి వర్గంవారు తెలుపుచున్నారు.

100 మైళ్ళతూర్పున శత్రుబాంబరును కూల్చుట

ఇవాళ మధ్యాహ్నము ఆబర్డీన్‌షైరు ప్రాంతమున బ్రిటిషు స్పిట్‌ఫైరు విమానములు ఒకజర్మను బాంబరును నూరుమైళ్ళతూర్పుకిరిమి కూల్చివేసినవి. బ్రిటిషువిమానాలు బాంబరుకు కనబడకముందు 27 వేల అడుగుల ఎత్తుకు ఎగిరినవి. అప్పుడు తనకోకవెంట స్పిట్‌ఫైరులు వస్తూ ఉండగా సముద్రమట్టమునకు అయిదుమైళ్లదూరం దూకడానికి జర్మనుబాంబరు ప్రారంభించినది ఇద్దరు జర్మను వైమానికులు తమ విమానమునుండి బయటికి దూకినారు. ఒకని గుమ్మటము తెరువబడలేదు. రెండవవాడు మళ్లీ కనబడలేదు. ఆబాంబరు సముద్రములోనికి పూలుటను స్పిట్‌ఫైరులు చూచి గమనించినవి.

ఇంగ్లాండు ఆగ్నేయభాగములో దాడి

ఇవాళ ఇంగ్లాండు ఆగ్నేయభాగములో ఒక శత్రువిమానము బాంబులనువేసినది. అది 5 మంది గాయములైనవి, కాని నికరంగా ఇంకా భోగట్టారాలేదు. శత్రువిమానములు కాబోలు ఇవాళ రాత్రి స్కాట్లాండు నైరృతిభాగంలో కనపడినవి.

ఇంగ్లాండు ఆగ్నేయభాగమున దాడిలో ఇద్దరు సివిలియనులు హతులైరనీన్నీ, మరికొందరు క్షతులైరనీన్నీ తర్వాతవార్త వచ్చినది. రెండుబాంబులు, ఒకటి అరిచేరకం, జిల్లాగ్రామం మీదిభాగంలో పడినవి ఒకబాంబువల్ల ఒక చిన్నయిల్లు కూలి, ముగ్గురిపైన పడినది. మరొక బాంబు సమీపమున పొలములో పడినది.

వ్యవసాయపుటుత్పత్తిని స్వాధీనపరచుకొనుట

ఫ్రాన్సులో జర్మని పాలనా పద్ధతులు

పత్రికారచయితల అరెస్టులకు ఉత్తరువులు

జర్లిను, జూలయి 6:—

ఫ్రాన్సులో జర్మనివారు స్వాధీనపరచుకొనిన రాజ్యభాగములోని ఆహారపదార్థములు, ఇతర విధములగు వ్యవసాయపుటుత్పత్తి ఫ్యాక్టరీలలో తయారుచేయబడిన పరకులును యుద్ధకార్యమునకై స్వాధీనపరచుకొనుచు జర్మని సైనికాధికారులు ఉత్తరువులను ప్రకటించిరి. వర్తకము చేయువారందరు మామూలు ప్రకారము తమ తమ వ్యాపారములను సాగించుచుండవలయునని ఉత్తరువు లివ్వబడినవి కొన్ని వర్తక సంస్థల యజమానులు దేశము వదలిపోయిరి. ఇట్టి సంస్థలను నిర్వహించుటకు జర్మనిఅధికారులు మాజేజర్లను ఏర్పరచుచున్నారు. సమస్తాలు కార్మికులు తమ ఉద్యోగమును మానుకొని పొమ్మనదగియు, సమ్మె జరుపకూడదనియు కతిపయము ఉత్తరువులు ప్రకటించబడినవి. వర్తకులు పరకులధరలను పెంచకూడదనియు, ఈ ఉత్తరువులను లంఘించువారికి కఠినశిక్షలు విధింపబడుననియు జర్మని సైనికాధికారులు లోకప్రకటన గావించిరి.

పత్రికారచయితల అరెస్టుకు ఉత్తరువులు

లండను, జూలై 6:—

అంతర్జాతీయ ప్రఖ్యాతి గాంచిన ఫ్రాన్సు పత్రికారచయితలు పల్టినాక్సు, టాబోసరి, హెన్రిడికారిలిస్, ఎమిలిచూరిగార్లు అరెస్టులకు ఉత్తరువు ఇవ్వబడినవనియు అసత్యపు వార్తలను వ్యాపింపజేసిరను నేరము వీరిపై మోపబడినదనియు జర్మనివారిస్వాధీనమునం దున్న ఫ్రాన్సు రేడియోద్వారా ఒకవార్త ప్రకటింపబడినవి. వీరు నలవురూ ఇటీవలనే ఫ్రాన్సునవదలి ఇంగ్లండునకు వెళ్లిరి.

ఓరాను యుద్ధము

ఫ్రాన్సునావలకు కలిగిన నష్టము

పీచి, జూలై 6:—

ఓరానుసంఘర్షణమున ఫ్రాన్సునావలకు కలిగిన నష్టము సరించి హావాస్ ఏజెన్సీ ఆజ్ఞియార్సు విలేఖరి ఈక్రిందివివరములను తెలుపుచున్నాడు:—

ఓరాను ప్రాంతమున బ్రిటను ఫ్రాన్సు యుద్ధనావలకు జరిగిన సంఘర్షణము ఫలితముగ ఫ్రాన్సు నావలు పెద్దవియాడు, చిన్నది ఒకటి ఒడ్డుచేరినవి. బ్రెటాగ్నియను 22 వేలటన్నుల ప్రమాణముగల ఫ్రాన్సు యుద్ధనావ రేవునందే యుండెనుగాని ఈ నావయం దున్న వారిలో పెక్కుమంది మరణించిరి. 26500 టన్నులు ప్రమాణముగల డన్‌కర్కు యుద్ధనావ, 22 వేల టన్నులు ప్రమాణముగల ప్రోకిన్యా యుద్ధనావ 2984 టన్నులు ప్రమాణముగల మోగడరు అను డిస్ట్రాయరు మునిగిపోయినది ఆ సంఘర్షణమున ఫ్రాన్సునావికులలో 200 మంది మరణించిరనియు 150 మందికి బలముగాయములు తగిలినవనియు తెలియుచున్నది. ఒడ్డు చేరిన నావలను రేవులలోనికి నెట్టు విషయమై ఇంజనియర్లు ఆలోచించుచున్నారు.

అలెక్జాండ్రియాలోని ఫ్రాన్సునావలు

కెయిరో, జూలై 6:—

అలెక్జాండ్రియ రేవులోని ఫ్రాన్సుయుద్ధనావలయందలి ఆయుధసామగ్రిని తీసివేయు కార్యము ముగిసినదని కల్నలు సాలిసుబరీజోన్సు గారొక ప్రకటన గావించిరి.

సిరియాలో సామ్య పరిస్థితులు

బ్రిటిష్ అధికారులు సిరియా వదలిపోవుట

బీరట్, జూలై 6:—

యుద్ధవిరామపు టొడంబడిక ఫలితముగ సిరియాలో పరిస్థితులు మారలేదు. దూరప్రాచ్యమున ఫ్రాన్సు ప్రధానసేనాని జెనరలు మిషెలి హోసరుగారిసేనలు యథాస్థానములం దున్నవి. ఫ్రాన్సు పరాజయమువల్ల సిరియా పరిపాలనా సౌష్ఠవమున కెట్టికొరత కలుగలేదు. సిరియాకు వచ్చియుండిన బ్రిటనుసైనికశాఖ ప్రతినిధివర్గపు నాయకుడు కలనలు సాలిస్‌బరి జోన్సుగారు తనపని ముగిసినదను భావముతో సిరియా వదలిపోయిరి. ఈ వారము ముగిసులోపుగ ఇతర బ్రిటిష్ ఉద్యోగులు సిరియానుండి ఇంగ్లండుకు ప్రయాణమయ్యెదరని తెలియుచున్నది. కాని ఐరోపాయుద్ధ పరిణామము అందు ముఖ్యముగ ఓరాను సంఘటనము సిరియాప్రజలను కలవర పరచుచున్నదని మాత్రము చెప్పవలెను.

బ్రిటిషుసైన్య బలము

20 లక్షలమంది ఆయుధదారు లుండుట

(రూటరు)

లండను, జూలై 7:—

ఇవాళ బ్రిటనులో 20 లక్షలకుపైగా ఆయుధదారులున్నారు అని బి. బి. సి. తెలుపుచున్నది. మొత్తానికి 30 లక్షల మందిని సైనికసేవకు పిలిచి యున్నారు.

బందరు

శ్రీరామా హైస్కూలుకు రికగ్నిషన్ తీసివేయుట

(స్వకీయవిలేఖరి)

జూలై 8:—బందరులోని శ్రీ రామా హైస్కూలు, దానికి చెందిన ఇరువదురు పేటలలోని పాఠశాలకు 1-5-1940 తేదీనుండి రికగ్నిషన్ తొలగించడమైనదని ది 2-7-40 తేదీ సాయంత్రం 4 గంటలకు జిల్లావిద్యాశాఖాధికారులు తెలియజేసిరి. పాఠశాల 17-6-40 తేదీ ప్రారంభమయ్యెను. 2-7-40 తేదీకి సుమారు 575 మంది విద్యార్థులు చేరి, జీతములుకట్టి, పుస్తకములుకొని యుండుటయు, మామూలుగా క్లాసులలో పాఠములు జరుగుచుండెను. అర్డరు ప్యాసుచేసిన తర్వాత రెండువారములకును, అందుకు తగినట్లుగా పాఠశాల యథావిధిగా ప్రారంభించబడి 15 రోజులు గడచిన తర్వాతను ప్రభుత్వమువారు పై ఉత్తర్వుల నిచ్చుటచే, ఆపాఠశాలలోని విద్యార్థుల పేరంట్సుకు, గార్డియన్‌లకు ఆందోళనయు, అసంతృప్తికల్గెను. కొంతమంది పేరంట్సు, గార్డియన్‌లు యీరోజున డైరక్టరుగారికి రికగ్నిషన్ తీసివేసిన ఆర్డరులు పాఠశాలలో విద్యార్థులు ప్రవేశించి జీతములుకట్టి పుస్తకములు కొన్న తరువాత పంపుచుచే పేరంట్సుకు, గార్డియన్‌లకు విద్యార్థులకు నష్టమువాటిల్లునుగాన, వీరికి కలుగనున్నదుస్థితిని విచారించి, యీ సంవత్సరమునకైనను రికగ్నిషన్ యిచ్చుటకును, రికగ్నిషన్ తీసివేయుచూ పంపిన ఉత్తర్వులను రద్దుచేయవలెనని కోరుచూ తంతి పంపిరి. యింతియకాక ఆపాఠశాలలోని ఉపాధ్యాయులు సుమారు 50 మంది నిరుద్యోగులగుట తటస్థించును డైరెక్టరుగారి ఆర్డరు పాఠశాలలు యీ సంవత్సరము ప్రారంభించక ముందు పంపియుండిన యెడల, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, గార్డియన్‌లకు, పేరంట్సుకునష్టముండెడిదికాదు. యీవిషయములో పట్టణములో చాలా అలజడిగా యున్నది.

* * *

వైశ్యుల సభ

ఈరోజున శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయములో వైశ్యుల బహిరంగసభ శ్రీ తటవర్తి నాగపోతరావుగారి అధ్యక్షతను జరిగెను. శ్రీయుతులు మోటమర్రి లక్ష్మీనారాయణ, బేసు వెంకటప్పయ్య, మాటూరి లక్ష్మీనరసింహారావు గార్లు వేదపీఠోత్సవములో జరిగిన వృత్తాంతమును తెలుపుచూ మాట్లాడిరి. యీదిసుక తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదింపబడెను. (1) 1-7-40 తేదీ సాయంకాలము షుమారు 4½ గంటలకు వేదపీఠోత్సవము సందర్భములో 252, 434 నెంబరు పోలీసుజవానులు దౌర్జన్యముగా వైశ్యులమును అవమానపరముగాను, అన్యాయముగాను దూషించి, వైశ్యుల ఊరేగింపు ఉత్సవమును నీచముగా తిట్టి ఉత్సవము ఆపుదలచేసినట్లు రూఢిపడినందున సదరు పోలీసు జవానుల చర్యను యీ సభవారు తీవ్రముగా నిరసించుచున్నారు. (2) పై అల్లరి విషయమై శ్రీ కృష్ణాకలెక్టరుగారికి తెలియజేసిపోలీసు జవానులపై చర్యతీసుకొనవలసినదని కోరుటకును శ్రీయుతులు తటవర్తి నాగపోతరావు, కంటేటి వెంకటశేషావతారము, ఉదయగిరి గోపాలకృష్ణయ్య, బేసు వెంకటప్పయ్య, మోటమర్రి లక్ష్మీనారాయణ, పాలకుర్తి శోభనాద్రి గార్లు నియమించబడిరి. 1-7-40 తేదీన మునిసిపల్ కౌన్సిలరును వైశ్యులును, వేదపీఠోత్సవములో పాల్గొనిన శ్రీ పాలకుర్తి శోభనాద్రిగారి నారు పోలీసువారిని దూషించిరనే నేరము క్రింద 2-7-40 తేదీ అరెస్టుచేయబడి వెంటనే జామీనుమీద విడుదలచేయబడిరి.

* * *

సివిక్ కార్డుదళము

జూలై 8:—జిల్లాపోలీసు సూపరింటెండెంటుగారి యాజమాన్యమున యుద్ధావసరముల బట్టి దేశరక్షణ నుపయోగించుటకు బందరు, దివితాలూకాలలో పెనమ, గూడూరు, మంగినపూడి, అవనిగడ్డ, పులిగడ్డ, వ్యాకనూరు గ్రామములలోను ఒక్కొక్క సెంటరులో 10 మంది గార్డులు 1 ఆఫీసరును ఏర్పాటు చేయబడెను. బందరు టౌన్ 11 డివిజన్‌లుగా విభజించి ప్రతి డివిజన్‌లోను పై విధమునకే సివికుగార్డు ఏర్పాటు చేయుచున్నారు. ఈ గార్డులకు వారమునకు 3 పర్యాయములు పోలీసు డ్రిల్లు 3 మాసములు వరుసగా నేర్పబడును

* * *

కృష్ణాజిల్లా యుద్ధకమిటీయొక్క కార్యనిర్వాహక సంఘమువారి సభ యీరోజున కలెక్టరుగారి ఆఫీసులో శ్రీ కృష్ణా కలెక్టరుగారి అధ్యక్షతను జరిగెను. శ్రీ కొల్లి పరరామయ్యనాయుడుగారు కార్యనిర్వాహకవర్గమువారు చేయవలసిన కార్యక్రమము గురించి చెప్పిరి

యీదిసువతీర్మానములను ఏకగ్రీవముగా ఆమోదించిరి.

యుద్ధవార్తలను ప్రచారము చేయుటకుగాను కావలసిన కరపత్రములను, అంగుకు సంబంధించిన విషయములను ప్రచురించుటకును, యీ ప్రచురణలను జిల్లాలోని అచ్చుప్రెస్సుల యజమానుల ఉచితముగా చేయుటకు కోరుటకును, ప్రచురణలకు కావలసినకాగితములు కమిటీవారే సప్లయి చేయుటకును, సినీమా ప్రదర్శనశాలలో విశ్రాంతికాలమందు యుద్ధవార్తలప్రచారములను ఉచితముగా ప్రదర్శించుటకు కోరుటకును, యిండియా డిఫెన్సు నేవింగ్సులో ధనము వినియోగించుటకును, బ్రిటిషుయిండియా సెక్యూరిటీలలోను ప్రజలు ధనము వెచ్చించుటకును హెచ్చరిక చేయుటకును తీర్మానించడమైనది. యుద్ధప్రచారమునకు కావలసినరిపోర్టులను తయారుచేయుటకు జిల్లా విద్యాశాఖాధికారిగారు అధ్యక్షులుగను, శ్రీయుతులు మదునూరి శేషగిరిరావుగారు, పెదసింగం వెంకటనారాయణగార్లు సభ్యులుగాగల కమిటీని ఏర్పాటుచేసిరి. యీ కమిటీవారు తయారుచేయు రిపోర్టులను జిల్లాయుద్ధకమిటీ అధ్యక్షులు కార్యదర్శి ఆమోదించినతర్వాత ప్రచురణ చేసి, డివిజనల్‌కమిటీలకు పంపుటకును తీర్మానింపబడెను. (స్వ. వి.)

పట్టణ కాంగ్రెసు సంఘముల ఎన్నికలు

బందరుపట్టణ కాంగ్రెసు 5 డివిజనల్ కాంగ్రెసు సంఘముల ఎన్నికలకు నిన్నటిదినము ఎన్నికోద్యోగియైన శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు నామినేషన్‌లను తీసుకొనిరి. 1-వ డివిజన్‌కు తప్ప మిగతా డివిజన్‌లలో పోటీలు లేకుండా పోవుటచే యీదిసువ వారు ఎన్నుకొనబడినటుల ఎన్నికోద్యోగి ప్రచురణచేసిరి. 2-వ డివిజన్-శ్రీ ఆర్కాటు జీవరత్నం (అధ్యక్షుడు) శ్రీ గురుజు సూర్యనారాయణ (కార్యదర్శి) యితర సభ్యులు. శ్రీయుతులు అవుటపల్లి హనుమంతరావు, మోటమర్రి లక్ష్మీనారాయణ, పసుమర్తి ఆదినారాయణ, కోట శ్రీరంగనాయకులు, పంద్రాజు సుబ్బారావుగార్లు. 3-వ డివిజన్ శ్రీ ఇల్లూరి తాతయ్య (అధ్యక్షుడు)-శ్రీ పినపాల వెంకటేశ్వరరావు (కార్యదర్శి), యితర సభ్యులు శ్రీయుతులు భోగాదుల వెంకటరామారావు, అడపాల శ్రీరాములు, చిట్టూరి రామారావు, కాశీనాథుని పూర్ణమల్లికార్జునుడు, దారా విశ్వేశ్వరరావు. 4 వ డివిజన్ - శ్రీ వంకాయల భాస్కరార్లు (అధ్యక్షుడు) శ్రీ ఉన్నవ కృష్ణయ్య (కార్యదర్శి) యితర సభ్యులు-శ్రీయుతులు తోపల్లి రామకృష్ణశాస్త్రి, లైసాని వెంకటసీతారామయ్య, మల్లెల శ్రీమన్నారాయణమూర్తి, మాచిభొట్ల చంద్ర మౌళీశ్వరరావు, కందిగొండ గంగాధర శాస్త్రి. 5 వ డివిజన్, శ్రీ కొజ శివరామయ్య (అధ్యక్షుడు), శ్రీ పట్లమూడి వేణుగోపాలరావు (కార్యదర్శి) యితర సభ్యులు-శ్రీయుతులు నిమ్మగడ్డ భోగేశ్వరరావు, మేరల ఆదినారాయణ, అనుముకొండ సూర్యనారాయణ, ఉదయగిరి ఎతిరాజబాబు, అశ్వధాటి రామమూర్తి. ఒకటవ డివిజన్‌లో పోటీలు ఉన్నవనియు, యీ పోటీలకు నామినేషన్‌లను ఉపసంహరించుకొనుటకు రేపటి వరకు గడువు ఉండుటచే ఏ సంగతి రేపు ప్రచురణ చేయబడునని ఎన్నికోద్యోగి తెలియజేసిరి. (స్వ. వి)

కర్నూలు

గ్రామముననబుపై కేసు

జూలై 4:— కోయిలకుంట్లతాలూకా నుండు పాపాల గ్రామ మేజస్ట్రేటుయగు యం. నారాయణరెడ్డి ఒక వ్యక్తిని అవమాన పరచినందులకుగాను 355 సెక్షనుక్రిందను, ప్రభుత్వోద్యోగి చేయవలసిన పని చేయకుండ అడ్డగించినందులకు 322 సెక్షనుక్రిందను, ఖూనీ చేయుటకు యత్నించినందులకుగాను 307 సెక్షనుక్రిందను, లైసెన్సులేని తుపాకిని తన స్వాధీనములో నుంచుకొనినందులకు ఇండియన్ ఆర్మ్సు ఆక్టు 19 (2) క్రిందను, సదరు గ్రామం కర్ణమును అక్రమ విషయమై అతనిని చెప్పుతోకొట్టి, మరియొకరిని రెండుతోటాలుగల తుపాకితో కాల్చుటకు ప్రయత్నించినందువల్ల పైన కనబరచిన సెక్షన్లక్రింద చార్జిచేయబడెను. మొదటి ముద్దాయి సోదరుడగు యం. రామిరెడ్డి (2 వ ముద్దాయి) తన అన్నతోచేరి దౌర్జన్యములో కర్ణమునుకొట్టి, మరియొకరిని చంపుటకు పూనుకొనినప్పుడు అతనికి సహాయము చేసినందులకుగాను ఇ పి. సి. 323 (దౌర్జన్యము) 307, 114 సెక్షన్లతో సహా (ఖూనీకి ప్రయత్నించినందులకు) చార్జిచేయబడెను.

కర్నూలుజిల్లా సెషన్సు జడ్జిగారు కేసువిచారించి తనయొక్క తీర్పులో యిట్లు తెలిపిరి. "పుల్లయ్యయొక్క సాక్ష్యము ప్రకారము కర్ణం నిజముగా తిన్నుటకుగాను కాలు చూపించియుండెచో, ఆ కారణముబట్టి 15 ముద్దాయి కర్ణమును చెప్పుతో కొట్టకూడదు. ఈ కారణమును బట్టి అతనికి శిక్షవిధించుటకు వీలులేదు అయితే 1వముద్దాయి చేసినపని కావలెనని చేసినదే. కర్ణమును అవమానపరచుటకుగాను అతనిని చెప్పుతో కొట్టినది. ఆ పెసర్లు 1వముద్దాయి యీవిషయమై నిర్దోషియని అభిప్రాయపడినప్పటికిన్ని, వారితో యేకీభవించక అతను దోషియని భావించుచున్నాను" అనిరి.

1 వముద్దాయి ఖూనీచేయుటకు యత్నించినందులకై 307 సెక్షనుక్రింద మోపబడిన నేరము సంశయముగా నున్నదిగాన రామసుబ్బారెడ్డిని భయపెట్టుటకుగాను చేసియుండవచ్చునని తలచెదను. యిటువంటిని గ్రామాంతరాలలో తరుచుగా జరుగుచున్నవి. యీ సెక్షనుక్రింద అతను దోషికాడు.

ఆఖరున జడ్జి 1 వముద్దాయి 355 సెక్షనుక్రిందను, లైసెన్సులేక తుపాకిని ఉంచుకొనినందులకు ఆరమ్సుఆక్టు 19(ఇ)క్రింద దోషియని భావించి ఒక్కొక్క సెక్షనుక్రింద రూ 200 లు జుల్మానా విధించుచు జుల్మానాయిస్వీకరించనిచో మూడు నెలల విడిఖైదును విధించిరి.

రెండవముద్దాయికి ఐ.పి.సి. 323 సెక్షనుక్రింద రూ 10 లు జుల్మానా విధించుచు, జుల్మానా చెల్లించనిపక్షమున పదునైదురోజులు విడిఖైదు అనుభవించవలెనని తీర్పుచెప్పిరి.

సదరు న్యాయవాదులను న్యూజాటుగ్రాంటు, కె. రంగనాథశాస్త్రిగారులు 1వముద్దాయి తరపునను, రావుబహదూరు టి. ఆర్. ఆర్. శాస్త్రి, జి వి. సుబ్బయ్య, పి. బుగ్గారెడ్డిగార్లు రెండవముద్దాయితరపునను వాదించిరి. (స్వ. వి)

దివిసీమ వార్తలు

ది 3-7-40 సాయంత్రం మూడుగంటలకు పులిగడ్డగ్రామములో రహదారి బంగాళాలో కృష్ణాజిల్లా ప్రసిడెంటుగారయిన శ్రీ కె. లక్ష్మయ్యనాయుడుగారి అధ్యక్షత క్రింద పౌష్యగ్రంథములను నిర్మాయించుటకు మీటింగు జరుపబడెను. కొంతమంది మెంబర్లు హాజరుకాని కారణమున తిరిగి మీటింగు యీనెల 8 వ తేదీకి మునగాల గ్రామమునకు నాయిదావేయబడెను. అనంతరము టీపార్టీ జరుపబడెను. 4 వ తేదీ ఉదయం అవనిగడ్డ బోర్డు హైస్కూలున్ను హాస్పిటలున్ను తనిఖీచేసి మధ్యాహ్నము బందరుకు తిరిగివెళ్లిరి.

దివి తాలూకా ఎదురుమొండి గ్రామమున 27-6-0 తేదీన సారాయి వండుచుండెగా కొంత మంది పల్లెకార్లను అవనిగడ్డ రేంజి ఎక్సైజు ఇన స్పెక్టరుగారు శ్రీ జనాబ్ మహమ్మద్‌లాల్ షరాఫ్‌సాహెబుగారున్ను వారి జమానులున్ను పట్టుకొనిరి. వారి యిండ్లను సోదాచేయగా 4 వంటబట్టీలున్ను కొన్ని సారాకుండలున్ను దొరకినవి. ఒకడు యింట్లోవున్న సారాయి ఎత్తుకొని పారిపోవుచుండగా వానినిచూచి పట్టుకొన్నారు. ఆస్తి అంతయూ పోలీసు స్టేషనులో డిపాజిటుజేసి కేసు దరియాప్తుచేయుచున్నారు.

అవనిగడ్డ బోర్డుహైస్కూలు హెడ్‌మాస్టరుగారయిన శ్రీ మాటేటి సత్యనారాయణగారిని పామర్రు హైస్కూలుకు, శ్రీ మహంకాళి వెంకటేశ్వరరావుగారిని గన్నవరంకున్ను ట్రాన్సుఫరులు జరుపబడినవి. (స్వ. వి.)

బరంపురం

జూలై 2. గతి 21-6-40 వ తేదీనుండి 28-6-40 వరకు పురుషోత్తపూర్ సమీపగ్రామమైన బొత్తొ సాంసింగి అనే స్థలములో సత్యాగ్రహ ట్రైనింగు క్యాంపు నిర్వహించబడెను. 85 మంది సత్యాగ్రహులు యీ క్యాంపునందు ప్రవేశించి శిక్షణ బడసిరి. శ్రీ విశ్వనాథదాసు (మాజీ ఒరిస్సా ప్రధాని)గారు కూడా యిందులో ఒకరైయున్నారు. ఈ ట్రైనింగు క్యాంపు గంజాం కాంగ్రెస్ వర్కర్సు లీగు తరపున జరుపబడెను.

ఆచార్య హరిహరదాసు (హరిజన సేవా సంఘాధ్యక్షులు) ఈక్యాంపు బహిరంగపరచుటేగాక పతాకోత్సవము కూడా జరిపిరి. ఏతత్సంద

సామ్రాజ్యస్థ భారతీయులు

జాంజిబారు, కెన్యా, ద॥ఆఫ్రికా, సింహళము బర్మా, ఫిజియను దీవులలో భారతీయుల స్థితి

భారత ప్రభుత్వ పరామర్శ

జాంజిబార్ లవంగముల ఒడంబడిక నక్కగా అమలుజరుగుచున్నది. నేడు భారతవర్తకులు వర్తకములో పూర్తిగ తమభాగమును కోలుకొనిరి-అని 1939-40 సం॥ బ్రిటిషుసామ్రాజ్యములోని వివిధ దేశములలోని భారతీయుల గురించి భారతప్రభుత్వము వ్రాసిన నివేదికలో గలదు. భూమి అన్యాక్రాంతముజేయుబిల్లు జాతి రంగు భేదములులేక సమానపద్ధతిని నడవుటకు ఏర్పరచుచు శాసనముగ చేయబడెను.

కెన్యాలో వలస నిర్బంధపుటిల్లులో కొన్ని అంశములకు భారతీయులు ఆక్షేపణ తెలిపిన మీదట, అందరు వలసవారిని రెండు లెగలుగ విభజించుచును, ఒక తరగతివారికి (భారతీయులు సహా) శాసనము మార్పుచేయకుండగను ఏర్పాటుగావించిరి. మార్పుచేసిన బిల్లు రాజాంగీకారమును పొందినది. వలసవలసహాసంఘములలో భారతీయుడొకడు నియమింపబడెను. అందువలన కెన్యాలో భారతీయుల నాందోళనపెట్టుచున్న సమస్యలు అనుకూలముగ పరిష్కారమైనవి.

ద॥ ఆఫ్రికాలో భారతీయులు భారతప్రభుత్వమునకు అనేకరాయబారములపంపినమూలక్యముచేయక 1939 జూన్ నుండి ఏషియాటిక్సు ట్రాన్సువాల్ల్యాండు అండు లేండింగ్ యాక్టు అమలులోనికివచ్చెను. 1939 ఏప్రిల్ 30 వ తేదీ నాటికి ఆసియావాసులు భూమిని స్వంతముగ గాని అద్దెకుగాని గలిగి లేనిచో మంత్రిగారి అనుమతిగైకొనగాని, లేక వర్తకముచేయువారుగాని భూమిగలిగినవారుగాని ఆసియావాసులు గారని రూఢియైనగాని వాటిని పొందియుండుటకు వీలులేదు. మరి రెండు సంవత్సరములవరకు ఆసియాఖండవాసులు అక్రమంగా ఆక్రమించుకొన్న ప్రాంతములకు వారి పేర హక్కుభుక్తముల గోల్డులా (1930) ననుసరించి క్రింద నుండెలవు.

విచారణసంఘం

ఆసియాఖండవాసులు యూరోపియన్ ప్రాంతముల నిజముగ చొచ్చుకొనిపోయిరేమో కనుగొనుటకు విచారించుటకు ఒకసంఘమును యూనియన్ ప్రభుత్వము నియమించెను. యుద్ధకాలములో వారిని ప్రత్యేకించు అధికార చర్య లేమియు గైకొనదు.

మిస్టర్ మారియేజెస్ కమిషనువారి నూచనల ననుసరించి ఇప్పుడు శాసనముచేయుటకు సమయముగాదనియు దేశము యుద్ధములో నుణిగియున్నదనియు ద॥ ఆ॥ యూనియన్ ప్రభుత్వమువారు మరియొకప్రకటన చేసిరి. కలగలుపు వివాహములు నిషేధించుచు శాసనము చేయగోరుచూ సైసంఘమువారు సిఫార్సుచేసియుండిరి.

సింహళము

సింహళములో రిక్రూట్ మెంటుకు ముందర 1932 ఫిబ్రవరి నుండువున్న కూలి ఇచ్చుటకు పలపుదేశ ఎస్టేటులందును, సామాన్య ప్రదేశ ఎస్టేటులందును మరతునంగీకరించినమీదట భారత ప్రభుత్వమంగీకరించెను. పైగా వలససంఘమువారు భారతీయులవలనవలన ఆదేశమునకు నష్టముగాక లాభమే చేకూరినదని వ్రాసినను ఆమంత్రులు ఇంకనూ ఆదేశమునకు భారతీయులవలసను ఆటంకపెట్టు పతిపాదనల జూచుచున్నారు. భారతప్రభుత్వమువారు చెప్పినమీదట అట్టినిబంధనలు పెట్టుటకు ముందు భారతప్రభుత్వముతో సంప్రదించుటకు ఒప్పుకొనిరి. ఉద్యోగసందర్భమున హద్దులేర్పరచుటకుగాని వలసవడ్డుటకుగాని చేయుశాసనములు అంగీకరించుటకు అంగీకరించకపోవుటకు రాజుగారి అనుమతి పొందవలసిన అవసరమున్నదని సింహళగవర్నరుగారు తెలిపియుండిరి.

సింహళ ప్రభుత్వమువారు భారతీయ కూలీల సదర్భమున పెట్టిన నిర్బంధమువలన గవర్నమెంటు డివార్టుమెంటులలో గోజులేకనములు గైకొనువారు చాలమంది తగ్గించివేయబడిరి. సింహళ ప్రభుత్వ స్కీమునుననుసరించి సింహళములో జన్మించినవారు 1934 సం॥ ఏప్రిల్ 1-వ తేదీ నాటికి సింహళములో ఉద్యోగములో లేనిచో, ఆపైని ఉద్యోగములోనికి వచ్చినవారిని తప్పించి దేశీయులకు పుట్టుకోగము లివ్వవలసియున్నది. 1940 ఉద్యోగము తగ్గింపు అవసరమయిచో ముందు సింహళీయులనే తగ్గింతురు. వర్తకసంభాషణలు జరుగునపుడు సంప్రదించుకొనవచ్చును. అంతేదనుకయినను ఈ అన్యాయ ప్రతిపాదనల నాపవలెననియు భారతప్రభుత్వమువారు తెలిపియుండిరి. గాని ఆప్రభుత్వము అది చెవిని బెట్టలేదు. భారతీయులవుద్యోగములవెంటనే అంతమొందించుచో ప్రస్తుతము జయప్రదముగ ఏ వర్తకసంభాషణలు జరుగవని చెప్పిరి.

ఈ సందర్భంలో సింహళమును భారతీయుల వలసపై ఆంక్ష వేయబడెను. వర్తకసంభాషణలు జరుగువరకైనా వారు దాని నమలుజరుపు అవసరలేదు. 5 ఏండ్లకు ఏర్పాటైనా కొద్ది సర్వీసులోపైన 1,354 మందిలో 1,225 ఉద్యోగములనుండి భారతీయులు తప్పింపబడిరి. 5 ఏండ్లపై సర్వీస్ వున్నవారిలో 1,323 మంది స్వచ్ఛందముగ మానివేయుటకంగీకరించిరి.

సింహళప్రభుత్వము వారిస్కీము ప్రకటించినప్పుడు కార్మికులలో అశాంతి ప్రబలినటుల గనుపించెను. దానివలన అనేకకార్మిక సంఘములు ఏర్పడెను. కార్మికసంఘోద్యమము దీనితో అమలులోనికి వచ్చినది.

మలయాలో కూలీ హెచ్చింపు

ఈ మధ్యన మలయాభారత ప్రభుత్వములకు మలయాలోని భారతీయుల కూలీహెచ్చింపు సందర్భమున ఉత్తరప్రత్యుత్తరములు జరుగుచుండగా యుద్ధమువచ్చి పడినది రబ్బరు వుత్పత్తి అధికమగుటతో 1937 సం॥ పూర్వమున్న కూలీరేటుకు యిప్పటి రేటును హెచ్చించిరి. యుద్ధమువలన ఖర్చులు యెక్కువైనందున కార్మికులకు ఒక పద్ధతి ననుసరించి వార్ బోనసు యిచ్చుటకు ప్రభుత్వము మంజూరుచేసిరి. దినభత్యము పొందువారికి ఏడాదికి 9 రోజులు జీతముపై సెలవు యిచ్చు ఏర్పాటులు చేసిరి. పబ్లిక్ అథారిటీస్ క్రింద వున్న సంస్థలన్నిటిలో ఇటులనే జరుగును.

బర్మాలో

గత జాన్యువరిలో మత కలహముతో భారతీయ వ్యతిరేక ప్రచారము ఆగిపోయెను. ఆశాంతి అంతిర్దేశములకు ప్రాకలేదు. బర్మా ప్రభుత్వము భారత ఏజంటు కృషి ఫలితముగ ఒక వారములోపునే శాంతి స్థాపింపబడుట సంతోషింపదగినది.

బర్మాలో భారతీయ కార్మికుల ప్రాబల్యమును విచారించుట బర్మా ప్రభుత్వము ఒక విచారణ సంఘమునియమించెను. అందు ఒక భారతీయుడుగూడా గలడు. అచ్చటి కార్మికుల నిజస్థితిని భారతీయులెంతవరకు కార్మిక ప్రపంచమునం దచ్చట ప్రాబల్యము వహించినది అసంఘమువారు నివేదింతురు.

బర్మా బిల్లులు

భూములకొనుబిల్లు, రంగూన్ మున్సిపల్ అమెండుమెంటుబిల్లు భూశాసనము ఇవన్నియు భారతీయులకు కొంతవరకు నష్టము గలిగింపవచ్చును భూములకొను బిల్లులో భారతీయాభిప్రాయము నకనుకూలముగ కొన్ని సవరణలు చేయవలెనని భారతప్రభుత్వమువారు చెప్పగా సవరణల చూడగా సెలెక్టుకమిటీవారు గమనించినట్లున్నది. భూమి తీసుకొనుటకు నష్టపరిహారముమార్కెటు విలువకు 5% చొప్పున చేయుటకు వారు ఏర్పరచిరి. ఈ పరిహారము హెచ్చింపవలెనని చెప్పవలసిన విషయములు భారతప్రభుత్వమువారాలోచించుచున్నారు.

రంగూన్ మునిసిపల్ సవరణ బిల్లు ననుసరించి ఆ కౌన్సిలులో సభ్యులసంఖ్య 34 నుండి 50 వరకు హెచ్చింపబడెను. ఇందు బర్మనులకు 50% ప్రాతినిధ్య మేర్పరుపబడును. క్రిందిసభవారిచే అంగీకరింపబడి పై సభలో సెలెక్టుకమిటీవారి హస్తములో ఈ బిల్లు ప్రస్తుతమున్నది. పురపాలక సంఘమునకు తాము చెల్లించుచున్న పన్నునుబట్టి చూచిననూ, సంఖ్యాబలమును బట్టిచూచిననూ ఈబిల్లు తమకు తగినప్రాతినిధ్యము లేకుండజేయుట పద్దేశింపబడినదని భారతీయులు గోలచేయుచున్నారు. ఈ సందర్భమున భారతప్రభుత్వమువారుగూడ బర్మాప్రభుత్వమునకు చెప్పిరి.

1938 టెనెన్సీ యాక్టు ననుసరించి 50,000 ఉత్తర్వులు చేయబడెననియు హైకోర్టువారు 6 ప్రధానకేసులలో తీర్పుఇచ్చిన దానిని బట్టియైననూ వాటిని సవరింపవలెనని తెలిపిననూ ప్రభుత్వము వినకనందున భారతప్రభుత్వము ఈ విషయము తానునడుపదాల్చినది శాసనసభలోని అనుభవజ్ఞులు విచారించుటకొక సంఘము నియమించిరి. వారినివేసికననుసరించి భూస్వాములకు రైతులకు సుహృద్భావము నెలకొనుటకు ఒక ఆర్డినెన్సు గావించబడెను. కమిషనువారి ఫైనలు రిపోర్టు రావలసియున్నది.

ఫిజీ దీవులు

ఫిజీదీవులలో కౌలుదార్లకు హెచ్చురక్షణనిచ్చుటకు దేశములోని భూమినంతనూ ఒకబోర్డువారి అధికారము క్రిందనుంచి, కొన్నిభూముల ప్రత్యేకము ఫిజీయన్లకే వుండునట్లును మిగిలినవి ఫెజియనౌకరులకు నిచ్చుటకును ఒక శాసనముచేయ ఏర్పాటులు గావింపబడుచున్నవి. భారతీయుల హక్కులు న్యాయముగ రక్షించుటకు భారత ప్రభుత్వము ఫిజీప్రభుత్వముతో రాయబారము సలిపెను. భారత ప్రభుత్వమువారి సూచననుననుసరించి ప్రస్తుతము భారతీయుల వలసనుగురించి విచారించుట చేయు యత్నములు యుద్ధము ముగియువరకు ఆపడమైనది.

అగ్నిప్రమాదం

జులయి 4:—పశ్చిమగోదావరిజిల్లా కైకరం గ్రామంలో 3-7-40 తారీఖున సాయంత్రం సుమారు 3 గంటలకు కౌలువదరిని వుండుకున్న వ్యవసాయదారులయిండ్లు సుమారు 60 కాలిపోయినవి. యావన్మంది వ్యవసాయతగుణమునుబట్టే యింటికద్దములేక కట్టుసడ్లలతో నిలిచియుండిరి. సుమారు రూ 6000 లు నష్టముకలిగెను.(పి. వి)

మైలాపూరు తెలుగు పిల్లల గతేమిటి?

కార్పొరేషను స్కూళ్లలో తెలుగులో బోధనావసరం

ఆంధ్ర మహాసభా స్థాయిసంఘపు అర్థనై జరు శ్రీ రామచంద్రుని వెంకటప్పగారిట్లు వ్రాయుచున్నారు:—

మైలాపూరు తమిళులైన అయ్యర్లకు అయ్యంగార్లకు కాణాచియని ఒక పొరపాటు అభిప్రాయ మున్నది. చిరకాలముగా ఇచ్చట నివసించుచున్న కమ్మరులు, చాకళ్లు, గొల్లలు, ఇక్కడవున్నారు. కాలక్రమానుగతంగా వచ్చిచేరిన మాలలు, మాదిగలు, వడ్డీలు వున్నారు. సుమారు 30 సంవత్సరాలుగా తెలుగు వకీళ్లు, బారిష్టర్లు, వారి గుమాస్తాలు, ఇంకా చిన్న పెద్ద యుద్యోగస్థులు, కొంతమంది డాక్టర్లు, వార్ల ఆశ్రితులు వచ్చి చేరుతూ క్రమముగా వృద్ధిపొందుతున్నారు. చుట్టుప్రక్కల గ్రామములనుండి వృత్తి నశించిన సాలీలు కూలివాలి చేసుకొని బ్రతుకుటకు కుటుంబములతో మైలాపూరులో భీమన్నపేట మొదలైన ప్రాంతాలలో చేరియున్నారు. కాని యిచట కార్పొరేషను ఎలిమెంటరీ స్కూళ్లలో తెలుగు పిల్లలకు తెలుగులో చదువుకొనుసౌకర్యము లేదు. ఉండినను ఒక్క హైస్కూలులో తెలుగుభాషగా నున్నదిగాని భాషేతర విషయములు తెలుపపిల్లలకు అరవములోనను, ఇంగ్లీషులోనను, చెప్పెదరట. ఏలాగైతే నేమి తెలుగువారి ఒత్తిడిచేత ఈ హైస్కూలు బ్రాంచిగా నున్న ఎలిమెంటరీ స్కూలులో నాలుగైదు సంవత్సరములు క్రితము ఒక తెలుగు టీచరును నియమించి తెలుగు బోధించుటకును, తెలుగులో బోధించుటకును, ఏర్పరచిరి. ఆ మాస్టరు ఈ నాలుగు సంవత్సరముల నుండి 1 వ తరగతి మొదలు 8 వ తరగతి వరకు అక్షరాలు మొదలు అన్ని సబ్జక్టులు ఒక పీరియడు కూడా విరామము లేకుండా పిల్లలకు పాఠములు చెప్పినాడు. వీలుంటే కుర్చీమీద కూర్చున్నాడు, లేకపోతే నిలువబడి చెప్పినాడు; కాళ్లు పీకితే చతికిల బడ్డాడు. కాని విసుగుకోకుండా శ్రద్ధాభక్తులతో విద్యాదానం చేసినాడు. తెలుగుపిల్లల సంఖ్యకూడా సంవత్సరమునకు సంవత్సరము అభివృద్ధియైనది. పరీక్షలఫలితములు కూడా చాలాతృప్తికరముగానున్నవట. ఇంతలో ఏమి వైపరీత్యము వచ్చినదో తే॥ 1-7-1940 న, తెలుగు సెక్షనును ఈ పాఠశాలలో తీసివేసినాము, ఇకమీ అవసరములేదు కాబట్టి ఉద్యోగము నిలుపుదలచేసినామని ఈ నాలుగుసంవత్సరములనుండి జట్కా సుజ్జులాగున పనిచేసిన ఆ తెలుగు మాస్టరు కొప్పోలు జగన్నాథరావుగారికి హెడ్మాస్టరుగారు చేవ్రాతుత్తర మిచ్చారు.

అయితే ఇప్పుడు చిక్కు, మాస్టరుబ్రతుకు తెరువు ఎట్లాఅని కాదు బ్రతుకలేకపోతేనే బడిపంతులన్నారు. ఏదో తంటాలుపడి ఎక్కడనో తల అమ్ముకొని మరల పదిరాళ్లు తెచ్చుకుంటాడతను. ఐతే, మైలాపూరులో తెలుగుపిల్లలగతి ఏమిటి? ఇది తల్లిదండ్రుల నెదుర్కొన్నప్రశ్న. చదువుసంధ్యలు లేకుండా బిడ్డలను పనాసలను చేయడమా, లేక ఆ ఆ లదర్గారనుండి అరవమే చెప్పించి భాషాంతరులను చేయడమా? ఇదియే సమస్య. ఇంతకు ఈ విద్యాలయాధికారులు తెలుగుసెక్షనులను తీసివేయడానికి కారణ మేమి? యని కొంత చర్చింతము. చాలినంతమందిపిల్లలు లేరా? వారివల్ల వచ్చురాబడి వారికై చేయు ఖర్చులకు సరిపోవడము లేదా? తెలుగు సెక్షను పెట్టినప్పటినుంచి ఆ సంవత్సరమున కాసంవత్సరము తెలుగుపిల్లలసంఖ్య వృద్ధియేగాని తగ్గలేదని వింటాము. కాదని వారు వివరంగా సంఖ్యలిస్తే సంతోషిస్తాము. ఈ గొడవ రాగానే ఇంకా ఈ విద్యాలయంలో చోక (యీ చుట్టుప్రక్కల) చదువుకోగల వయస్సులోనున్న తెలుగు పిల్లల లెక్క తీయించినాను. సుమారు 60 మందిదాకా లెక్క తేలినారు. పైన పేర్కొన్న చాకళ్లు, కుమ్మరు, మాలమాదిగలు, వడ్డీలు మొదలైనవారి పిల్లల లెక్క యీ 60 లో చేరలేదు. కేవలము ప్లీడర్లు, ప్లీడరుగుమాస్తాలు, చిల్లరమల్లర ఉద్యోగస్థుల పిల్లలే యిందు నమోదైనారు. వారి లెక్క కూడా యింకా పూర్తికాలేదు. ప్రస్తుతము గత సంవత్సరము యీ పాఠశాలలోనే చదువుచుండి న్యాయతః యీ విద్యాలయములోనే యీ సంవత్సరము కూడా చదువ తగిన పిల్లలు ఆ 2, 3, 4, 5, 6, 7, 8, తరగతులవారు 44 మంది వున్నారు.

ఈ 44 మంది పల్ల నెలకు సుమారు 100 రూపాయి కంటె ఆదాయము వచ్చింది ఇందులో తెలుగు ఉపాధ్యాయుని జీతమునకు ఖర్చు రూ 25 మాత్రమే. కాబట్టి యీ సంవత్సరము కొత్తపిల్లలను చేర్చుకొనకున్న తెలుగు పిల్లల తెలుగు చదువులాభదాయకమే గాని నష్టకరము కాదు.

మరి పిల్లలు చాలినంత మంది ఉన్నప్పుడు వారికి తెలుగు చదువుకునే సౌకర్యము కలుగజేయుట నష్టకరముకాక పోనడమట్లుండ లాభముగా కూడ ఉండినప్పుడు మరి యీ వైపరీత్యమెందులకు కలిగినది. తమిళము దాత, తమిళుల ప్రాబల్యము, తెలుగుకు ఎందుకు అవకాశమివ్వాలని తెలియనివారు అంటే అవమన్నవా. కుళ్ళాగబుద్ధిగల తమిళ సోదరులట్లు అనరని నాకు నైర్మల్యమే. ఏల ననగా తెలుగుధనము, తమిళధనము, తెలుగుదానము, తమిళదానము అనే ఆరాలుగనే మిగత క్షేత్రాల మాట ఉంచండి చెన్నపట్టణములోనే శ్రీ పార్థసారథిస్వామివారుపమేతు పన్నుపండుకొనవలసినదే. తద్దాశ్రితులకు స్వాములకు, అయ్యలకు 'తత్తు' 'తదితము' కూడా హుళక్కి అవుతాయిసరే ఈ కంప అంతా కడలించడమెందుకు ఏదో ప్రైవేటు సంస్థ అది. పరిపాలనావిధానాలు వారి యిష్టము అని పెద్దమనుష్యుల అభిప్రాయమయ్యేట్టయితే కొదవరాదుగాని అయితే అంతమాత్రముచేత విద్యాలయాధికారులు నిరపరాధులు అనడానికి వీలులేదు.

ఇచ్చటనున్న కార్పొరేషను స్కూళ్లు జూన్ మూడవవారము, ప్రారంభములో తెరిచినారు. ఈ స్కూలు జూన్ నెల 27 వ తారీఖున తెరిచినారు. తెలుగుపిల్లలు మామూలుగా తమ తరగతులలో కూర్చున్నారు. హఠాత్తుగా జూలై 1 వ తేదీని ఈ వార్తచెప్పి పిల్లలకు సర్టిఫికెట్లనిచ్చి పంపివేసున్నారు మళ్లీ ఆస్కూలులోనే చేర్చి అరవమే చెప్పండి అని సమ్మతించమనా? ఏంచేయమను పిల్లలను? అనే అవస్థలో నేవున్నారు తల్లిదండ్రులు. సామాన్యంగా హైస్కూలు చదువుకుపంపేవాళ్ళంతా తమపిల్లలను అస్కూలు బ్రాంచిలోనే చదివిస్తే మంచిదని తలుస్తారు. అంచేత చాలామంది ఇక్కడనే చదువుతున్నారు. కార్పొరేషను స్కూళ్లసంగతి చెప్పవలసినదేలేదు కదా. పోనీ అక్కడైనా క్రొత్తగా తెలుగు ఏర్పాటుజరిగే ప్రయత్నము చేద్దామంటే ఇప్పటికే మూసువారములు కావస్తున్నది ఆ స్కూళ్లతెలంచి భగీరథ ప్రయత్నము జరిగితేనే కాని అక్కడ ఫలించదు ఇంకా కోర్టు తెరవలేదు. కాబట్టి కొందరువకీళ్లు వకీళ్లసుమాస్తాలు గ్రామాంతరాలనుండి తిరిగిరాలేదు.

ఈ విషయమై మైలాపూరు ఆంధ్రులలో అలజడిగానున్నది. గత్యంతరమేమి యని పిన్నలు పెద్దలు ఆలోచిస్తున్నారు. మొత్తానికి ఇది విధిలేక మీపిల్లలకు తమిళము చెప్పించుకుంటారా లేక ప్రత్యేకంగా తెలుగు చెప్పించుకొనే ఏర్పాటుచేసుకోగల పత్తామీపద్ద ఉన్నదా? అని ఆంధ్రులకు వేయబడ్డ ప్రశ్నలు ఇది. ఆంధ్రులలో విద్యావిధులైన హేమాహేమీలున్న ప్రదేశమిది. ఏమి జవాబిస్తారో?

రూధర్‌ఫర్డుదొర ఆంధ్రదేశయాత్ర

ఆంధ్రుల కర్తవ్యము

శ్రీ సుమ్మశిదల వెంకటసుబ్బారావుగారిట్లు వ్రాయుచున్నారు. గోష్టి, బెజవాడ.

ప్రస్తుత మద్రాసుగవర్నరుగారికి సలహాదారైన రూధర్‌ఫర్డుదొర యీనెల రెండవవారములో ఆంధ్రదేశమందు సంచారము చేయుదురని పత్రికలు తెలుపుచున్నవి. కాంగ్రెసువారు శ్రీవారిని సందర్శించరుకొని సందర్శించే యితరపార్టీల వారికి యీక్రింది మనవిచేయ సాహసించుచున్నాను.

రూధర్‌ఫర్డుదొర యిటీవల యీరాజధానీ విభజనకు వ్యతిరేకముగ కంజీవరం మహాసభ కొక సందేశమును పంపెను. ఆంధ్రులీసమయమున వారిమనస్సును మార్చి, సర్వర ఆంధ్రరాష్ట్రస్థాపనగూర్చి తమ మనోనిశ్చయమును నిస్పష్టముగ నెరిగింపవలెను. ఆంధ్రులకు ప్రపంచములో ప్రత్యేకస్థానము లేనిచో యీ యాందోళన మనమెట్లు ఉత్సాహముగ పాల్గొనగలము? ఆంధ్రరాష్ట్రమే మనకున్నచో మనము ఒకలక్ష్యమును కాదు. పదిలక్షలైనను సమకూర్చగలిగియుండెడివారమని రూధర్‌ఫర్డుగారికి మనమిప్పుడు నచ్చజెప్పవలెను.

ఆంధ్రుల కీ సమయమున ప్రత్యేక ఆంధ్రసేనయు, ఆంధ్రవిమానాశ్రయము, ఆంధ్రనౌకాదళము, ఆంధ్రయూనివర్సిటీ శిక్షాశిబిరము, ఆంధ్ర హైకోర్టు, తుంగభద్రప్రాజెక్టు మున్నగు ప్రత్యేక ఆంధ్రసమస్యలగూర్చియు ఆంధ్రనాయకులు దొరగారితో ముచ్చటించుట అవసరము.

అఖిలభారతసమస్య లన్నియు చర్చించుచున్న యీసమయమున ఆంధ్రులు తమసమస్యల విషయమై యేమరక యుండెదరుగాక.

నర్సాపురంతాలూకా కాంగ్రెసు కార్యనిర్వాహకసంఘం

పాలకొల్లు, జూలయి 5:—

నర్సాపురంతాలూకా కాంగ్రెసు సంఘం కార్యనిర్వాహకవర్గపు సమావేశము జూలయి 4 తేదీ జరిగినది శ్రీ॥శ్రీ॥ పుల్లెల శ్యామసుందరరావు శనివారపు సుబ్బారావుగార్ల అకాలమరణములకువగచుచు తీర్మానించిరి. తాలూకా రాజకీయ మహాసభను జరుపుట అవసరమని నిర్ణయించి, స్థలము, సమయము వగయిరానిర్ణయించుటకు అధ్యక్షులకు కార్యదర్శుల కధికారమొసంగిరి. కాళిపట్టణ రైతులకు జరుగుచున్న అక్రమములను తొలగించుటకు తగినచర్య తీసుకొనవలసినదిగ జిల్లారాష్ట్ర సంఘములవారిని కోరిరి. ప్రతి కార్య నిర్వాహకసభ్యుడును కనీసము 300 ల సభ్యులను, ప్రతితాలూకా కాంగ్రెసు సభ్యుడును కనీసము 100 మంది ప్రాథమిక కాంగ్రెసు సభ్యులను, చేర్పించవలసినదిగా తీర్మానించిరి. (ఒ. వి.)

గుంటూరుజిల్లా గ్రంథాలయ సంఘము

ఈజిల్లాలోని రిజిష్టరైన గ్రంథాలయములకు యిదివరకువలెనే యీసంవత్సరముకూడ జిల్లాబోర్డువారు విరాళము నొసంగెదరు. కాన అన్ని గ్రంథాలయములవారు జిల్లాబోర్డు అధ్యక్షునకు గతిసంవత్సర ఆదాయవ్యయములను యితర అభివృద్ధికరములను కార్యములను తెలియజేయుచూ యీనెలాఖరులోగా దరఖాస్తులు పంపుకొనవలెను అని గ్రంథాలయ సంఘాధ్యక్షులు శ్రీ శరణు రామస్వామిచౌదరిగారు తెనాలి నుంచి వ్రాయుచున్నారు.

కడపలో శ్రీ ప్రకాశంగారు

గ్రామపునర్నిర్మాణ కార్యక్రమము

కడప, జూలై 4:—

ఆంధ్రరాష్ట్ర సంఘాధ్యక్షులగు శ్రీ టి. ప్రకాశంపంతులుగారు బొంబాయి నగరములో జూన్ నెల 29, 30 తేదీలలో జరిగిన అఖిలభారత ప్లానింగుకమిటీ భూమివిధాన సబ్‌కమిటీ యొక్కయు, జనరల్ బాడీయొక్కయు సమావేశములకు వెళ్లి చెన్నపురికి పోవుచూ మున్న రాత్రి బొంబాయి మెయిలులో యిచ్చట దిగిరి.

శ్రీయుతులు కె. కోటిరెడ్డి, ఎం. ఎల్. ఎ. యన్. రంగారెడ్డి, ఎం. ఎల్. ఏ డి. రామసుబ్బారెడ్డి, ఎం. ఎల్. సి. స్వర్ణా నాగయ్య, ఎం. ఎల్. ఏ., పి. వి పట్టాభిరామిరెడ్డి, (జిల్లాబోర్డు వైస్ ప్రసిడెంటు) సి. హెచ్. వెంకోబరావు, ఆదినారాయణరెడ్డి, (జిల్లా కాంగ్రెస్సు కమిటీ అధ్యక్షులు) శ్రీమతి కె. రామసుబ్బమ్మ (జిల్లాబోర్డు అధ్యక్షురాలు) వి. చిదానందంగార్లు, మెడా వెంకయ్య, వరదారెడ్డిగార్లు వీరిని కలుసుకొనిరి.

ఈ జిల్లాలో స్వయంపోషక సూత్రముపై ఆదర్శపాయముగ కొన్ని గ్రామములను మార్పుటకై ఒక విధానమును చర్చించిరి. ప్రస్తుతము కడప తాలూకాలో అలంభాశాపల్లెయున్ను, కాసులాపురం తాలూకాలో రంగశాయిపురం గ్రామమున్ను, జమ్మలమడుగు తాలూకాలో చౌటపల్లె గ్రామమున్ను, బద్వేలు తాలూకాలో ఎతిరాజపల్లెయున్ను గ్రామపునర్నిర్మాణ కార్యక్రమము కొనసాగించుటకై కేంద్రములుగా ఏర్పరుపబడెను. ఈ గ్రామములలో ప్రథమమున ఎకనామిక్ సర్వే చేయుటకు తీర్మానింపబడెను.

నిన్న సాయంకాలము శ్రీ ప్రకాశం పంతులుగారు కడపకు మూడుమైళ్లదూరమునందున్న అలంభాశాపల్లెకు వెళ్లిరి. ఈ గ్రామములో 150 ఇండ్లును, 500 జనసంఖ్యయు గలదు. ఈ గ్రామమునుండి శ్రీ వరదారెడ్డిగారు చెన్నపురిలో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్సు సంఘమువారు ఏర్పరచిన వాలంటియరు శిక్షణకు వెళ్లి తిరిబ్బిదై వచ్చియున్నారు.

అనేకమంది స్త్రీలు, పురుషులు హాజరైరి. శ్రీ ప్రకాశం పంతులుగారు గ్రామములను స్వయంపోషక సంస్థలుగా యొనరించి విధానసూత్రములను గ్రామప్రజలకు బోధించి వారి గ్రామములో త్వరలో జరుగనున్న కుటీర్పులకు సంసిద్ధులై యుండవలెనని చెప్పిరి.

జిల్లాబోర్డు అధ్యక్షులైన శ్రీ పట్టాభిరామిరెడ్డిగారు గ్రామపునరుద్ధరణ కార్యక్రమములను కొనసాగించుటకై రు 1000/- జిల్లాబోర్డునుండి విరాళమొసగెదనని చెప్పిరి. శ్రీ వరదారెడ్డిగారు ఈ గ్రామములో కార్యక్రమము జరుపుటకై నియమింపబడిరి.

ఈ దినము ఉదయము శ్రీ ప్రకాశంపంతులుగారు కాంగ్రెసునాయకులలో భారతదేశరాజకీయ పరిస్థితులను, అంతర్జాతీయ పరిస్థితులను చర్చించి, 10గం. చిత్తూరుమీదుగా మోటారులో చెన్నపురికి వెళ్లిరి.

శ్రీ ప్రకాశం పంతులుగారు తాటిపత్రి తాలూకా అమర్లదిన్నె గ్రామమునకు వెళ్లి ఆ గ్రామములోను ఆగ్రామమునకు పరిసరముననున్న ఇతర నాలుగు గ్రామముల ప్రజలకు గ్రామోద్ధరణసూత్రములపై ఉపన్యసించిరి. గ్రామోద్ధరణ కొనసాగించుటకై ఈ నాలుగు గ్రామములకును ఇదివలకు ఒకసబ్‌కమిటీ ఏర్పాటు చేయబడియుండెను. ఆ సబ్‌కమిటీ సభ్యులకు సంపూర్ణసహకార మొసగవలెనని గ్రామప్రజలను శ్రీ ప్రకాశంగారుకోరిరి. ఈ గ్రామములలో 800 రాటములును, 100 మగ్గములును పనిచేయుచున్నవి. 2 లేక మూడు నెలలలో గుడ్డలను ఉత్పత్తి చేయుటలో ఈగ్రామములు స్వయంపోషకములై వెలయగలవు ఇచ్చట చేతితో కాగితములనుచేయు పరిశ్రమకూడ స్థాపింపబడినది. ఈనెల ఆఖరులో కాగితములు ఉత్పత్తిచేయబడునని తలంపబడుచున్నది.

ఈ కార్యములను కొనసాగించుటకై శ్రీ మూలా నారాయణస్వామిగారు ఆర్థికసహాయ మొనర్చుచున్నారని శ్రీ ప్రకాశం పంతులుగారు నాతో సెలవిచ్చిరి. (స్వ. వి.)

తిరువత్తియూరు పాడిపశువుల మార్కెటు

మదరాసు, జూలై 4:—

జూను 27 వ తేదీతో అంతమైన వారములో తిరువత్తయూరు మార్కెటుకు ఆవులు, గేదెలు వెనుకటి వారముకంటె ఎక్కువగా వచ్చెను. ధరలు నిలుకడతోనుండెను. డిల్లీ, లేక ముర్రా గేదెలు యిప్పుడే వచ్చినవి. 20 గోలు ఆవులు ప్రారంభమున 91 యుండెను. క్రొత్తగా 72 వచ్చెను. 62 అమ్ముడయెను. నిలవ 101. నాటు గేదెలు మొదట 67 యుండెను. 85. క్రొత్తగా వచ్చెను. 70 అమ్ముడయెను. నిలవ 85 పాడిపశువులధర లిట్లుండెను. ఒంగోలు ఆవులు 1-2 యీతలవి, 2-3 పళ్లు పాలిచ్చేవి- 90-110 రూపాయలు. మూడునాలుగు పళ్ళు పాలిచ్చేవి. 1-0-125 రూపాయలు. మూడు నాలుగు యీతలవి, 2-3 పళ్ళు పాలిచ్చేవి, 80-100 రూపాయలు. మూడు నాలుగు పళ్ళు పాలిచ్చేవి. 100, 110 రూపాయలు. నాటుగేదలు 1-2 యీతలవి 2-3 పళ్ళు పాలిచ్చేవి, 50 80 రూపాయలు. మూడు నాలుగు పళ్ళు పాలిచ్చేవి, 80-100 రూపాయలు. మూడు నాలుగు యీతలవి 2-3 పళ్ళు పాలిచ్చేవి, 45-70 రూపాయలు. మూడు నాలుగు పళ్ళు పాలిచ్చేవి, 70-80. మిశ్రమజాతి ఆవులు 120 180 రూపాయలు.

రాపూరు తాలూకా కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గము

రాపూరు తాలూకా కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గ సమావేశము జులయి 1 వ తేదీ జరిగినది. శ్రీ వంకవోలు వెంకటసుబ్బారెడ్డిగారు అధ్యక్షులుగ ఎన్నుకొనబడిరి. కీ. శే. పుల్లెల శ్యామసుందరరావుగారి మరణమునకై సంతాపము ప్రకటించుచుతీర్మానించిరి. ఆచార్యరంగాగారిని రామలింగయ్యగారిని విడుదల చేయవలసినదిగా ప్రభుత్వమువారిని కోరిరి. శాంతిసైనిక శిబిరసంస్థాపన విషయమై శ్రీ దేగా రామిరెడ్డి, వంకవోలు వెంకటసుబ్బారెడ్డి మాచిల్ల ఆదినారాయణయ్యగార్లతో నొక సంఘమును నియమించిరి. (ఒ. వి.)

లండను మార్కెట్టు

(యూ ప్రె. కేబిల్)

లండను, జూలై 6:—

మన మార్కెటునందు ఋణము లూసంగుటకు ద్రవ్య మధికంగా నుండెను. ఆర్థసంవత్సరం ముగియుటచేత బిల్సుపై 1% చొ॥న బాండ్సుపై 125% చొ॥న బ్యాంకులు ఋణము లూసంగుచున్నవి. వాల్‌స్ట్రీటుధరలు స్థిరముగ నుండెను.

విదేశధరలు

(రూటరు ప్రత్యేకసర్వీస్)

లండను మారకము

లండను, జూలై 6:—

తంతెమీద	కడపటిధర	నేటిధర
లండను- న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
	టు -4 08½	టు -4.08½
లండను - ప్యారిసుకు	—	—
,, బెల్జియంకు	—	—
,, మాడ్రిడ్	37.70½	37.70½
,, మాంట్రీల్	4.43/4.47	4.43/4.47
,, అమ్స్టర్‌డమ్	—	—
,, బ్రుస్సెల్సుకు	—	—
,, మిలాన్	—	—
,, బ

అమెరికాకు, రష్యాకు
చైనా విజ్ఞప్తి

ఆంధ్రపత్రిక

1940 సం॥ జూలై 7 తేది ఆదివారము

ఆధునిక విజ్ఞానానికి పత్రికాప్రకటనం
ఎంత అవసరమో
ఆధునిక వ్యాపారానికి పత్రికాప్రచురణ అంతఅవసరం

ఐకమత్యముతో బ్రిటనుకు సహాయం చెయ్యండి

భారతీయులకు మద్రాసు గవర్నరు విజ్ఞప్తి

భారత భవిష్యత్తు బ్రిటనుపై ఆధారపడియున్నది

మద్రాసు సెరిపు మీటింగు ఉపన్యాసములు

మద్రాసు, జూలై 7:—

భారతదేశముపై త్వరలో శత్రువు దాడి చేయునని నేను తలంపను గాని భారత భవిష్యత్తు బ్రిటనుపై ఆధారపడియున్నది. విభేదముల చంపుకొని ఐకమత్యముతో యుద్ధయత్నములన్నింటితో సర్వవిధముల బ్రిటనుకు తోడ్పడవలెను—అని నిన్న సాయంత్రము సెనెలు హౌసులో మైఖేల్ గారిచే ఏర్పరుపబడిన సభలో నుపన్యసించుచు చెప్పిరి.

సర్ మహమ్మద్ ఉస్మాన్, సర్ కె. వి. రెడ్డి, డా. అరండేల్, జి.ఎ. నటేశన్, ముత్తయ్య చెట్టియార్, బవరుగారలు భారతభవిష్యత్తు బ్రిటనుపై ఆధారపడియున్నదనికి. గవర్నరు ఆ వుపన్యాసముల సారాంశము తెలుపుచూ విదభేదముల విస్మరించి సంగ్రామములో బ్రిటనుకు తోడ్పడండి అని చెప్పిరి.

గవర్నరుగారుపన్యసించుచు ఇట్లు చెప్పిరి:—యుద్ధము చాలా ప్రధాన ఘట్టమునకు చేరుచున్నది. మిత్రమండలి ప్రభుత్వములు, తటస్థ ప్రభుత్వములు తలంచకుండగనే ప్రతి ఘటింపబడుట ఆశ్చర్యాందోళనములతో గనుచుంటిమి. ప్రచండ జర్మను బలము నెదుర్కొనుటకు గ్రేటు బ్రిటను, బ్రిటిష్ సామ్రాజ్యము ఏకాకియై నిలబడియున్నవి.

రాజ్యాంగ సమస్య

భారతదేశములోని రాజ్యాంగ సమస్యా ప్రాధాన్యము నేను బాగుగ ఎఱుంగకపోలేదు. ఈ దేశములోని అన్ని కక్షులవారు సమాధానమునకు వచ్చుట అత్యంతప్రాముఖ్యమైనదని నాకు తెలుసును నేడో, రేపో సమాధానము కుదురగలదు. అది సాధ్యమైనంత త్వరలో అయినచో అంతేకన్న కోరునది ఏమి గావలెను? ఒక్క గ్రేటుబ్రిటను, భారతదేశముల భవిష్యత్తే గాక యావత్ప్రపంచ భవిష్యత్తు బ్రిటిష్ సామ్రాజ్య భవిష్యత్తుపై ఆధారపడి యున్నది. రాబోవు మాసములలో భూమ్యాకాశ సముద్రములందు జరుగు సంఘర్షణల ఫలితమును బట్టి ఇది ఆధారపడియుండును. అందువలన భారత భవిష్యత్తు బ్రిటిష్ భవిష్యత్తుతో కట్టువడి యున్నదని తిరిగి ఉద్ఘోషించుచున్నాను.

విభేదముల విస్మరింపుడు

మనము కుంతంత దూరపు పరిస్థితుల నెదుర్కొనుచున్నాము. చరిత్రలో ఎప్పుడును ఇటువంటి కష్టసమయము రాలేదు. గ్రేటు బ్రిటనుపై శత్రువు దాడి సలుపుచున్నాడు. మనము శౌర్యధైర్యసాహసములతో శత్రువు నెదుర్కొనవలసియున్నది. భారత రాజకీయములందు మీ దృక్పథములు, స్వాభిప్రాయములు, కక్షాభిప్రాయములు, సంగ్రామ ఉద్దేశ్యములు ఎటివైనను, పరిస్థితుల ప్రమాదమును గమనించి, స్వాతంత్ర్య లక్ష్యమునకై తమకే గాక, యావత్ప్రపంచమునకు తమ సర్వశక్తియుక్తుల ధారపోయు ప్రతి వారును ఏమాత్రము నెమదీయరాదు.

ఘోరముగాని తప్పనిసరి!

వెల్లూరులో నేను మాట్లాడినప్పటికి ఇప్పటికి ఫ్రెంచి నౌకాదళ సమస్య కొంత పరిష్కారమైనది. ఫ్రెంచి నౌకాదళమును మా అధికారము క్రిందకు తెచ్చుకొనుట ఘోరమేగాని అది అవసరము, తప్పనిసరియు నైనది. ఫ్రెంచి నౌకాదళము జర్మను హస్తగతమగుచో, జర్మను, ఇటాలియను నౌకాదళముతోపాటు బలవత్తరమై బ్రిటిషు నౌకాదళబలముతో సరిసమానమయ్యెడిది. అట్టి తరి జర్మనులకు సమానబలమేగాక యింకెంత అధికబలము గూడా చేకూరెడిది. అప్పుడు ఏ ప్రదేశమునకైన జర్మనులు తమ సైనికశేషుల పంపుటకు సులభసాధ్యమయ్యెడిది. బ్రిటిష్ నౌకాదళము గావించిన చర్యకు ప్రతివారికి వగపు పుట్టక మానదు. ప్రస్తుత యుద్ధము జరుగునంతవరకు, యూరపు, ఆసియా, ఆఫ్రికా, ప్రపంచము నందలి ఇతర భాగములందున్న సర్వసముద్రములపైనూ బ్రిటను సముద్రాధిపత్యము అవిచ్ఛిన్నముగ నుండునని మనము తెలియును. (కరతాళధ్వనులు)

'జర్మనులు విజయమొందుచో ఈ దేశమునకు సంప్రాప్తించు ప్రారబ్ధము గూర్చి చెప్పుచో భయమును పెంపొందింపజేయుచున్నాడని కొందరనవచ్చును కాని ప్రజలలో భయము పెచ్చించుట నాయుద్దేశ్య మెన్నటికిని గాదు. యుద్ధ ఫలితమేమైనను మన మెమియు ఆత్రిజెడనక్కర లేదనువారికి ఈ పత్రము హెచ్చరించి ఆ అభిప్రాయమును నాశనము చేయవలసియున్నది. అన్ని తెగలు, అన్ని జాతులవారు సైన్యమునందు చేరుటకు ఆతురులైయున్నారని నాకు తెలియును, అట్టి వారి కోర్కె తీరునట్లును వారికి ఉత్సాహము కలుగుచేయుటకును నాకు సాధ్యమగునంతలోయు గావింతును. (హర్షము)

మద్రాసుదళప్రశంస

వెనుక మద్రాసు సైన్యములో చేరి పోయిన వారి పుత్రులు మనుమలు తిరిగి ఆసైన్యముల పునరుద్ధరింపవలెనని అభిలాష గలిగియుండుటయందు భారతదేశములో ఎవరికిని మద్రాసు సైనికులు తీసిపోరని విదితమగుచున్నది. (హర్షము) మద్రాస్ దళము చేసిన సేవ అపూర్వమయినది. వారే భారతదేశములో మొట్టమొదట ఉండివసేవయనదగునుఅట్టి రాజభక్తిగలట్టియు, శౌర్యధైర్యములగలట్టియు, బ్రిటిషుసామ్రాజ్యముకొరకు, భారతదేశముకొరకు ఎవరి పూర్వులు పోరాడిరో, అట్టి సైనికుల సేవగొనుటకు ప్రతి అవకాశము గల్పింపబడును. (హర్షము)

భారత ప్రభుత్వమునకు ఆదరణమును పునరుద్ధరింపుమని నేను సూచించియుంటిని అది పూర్తిగ గాక పోయినను కొంతవరకైనను తిరిగి నిర్మింపగలమనియు తలచుచున్నాను.

విమానదళము

ఈ దేశమునందు ముఖ్యముగ ఈరాష్ట్రమందలి యువకులు విమానదళములోనూ యుపయోగపడవచ్చును. దక్షిణాపథమునందలి భారతీయులకు యంత్రములందును. ఇంజనీయరింగు నందును గొప్ప అభిమానముగలదు. అందు చేత వేలకువేలు ఇచ్చుటియుపకులు చక్కని విమాన పైలట్లుగను, విమానోద్యోగులుగను పనికివత్తురని, తలంచుచున్నాను. వారు తగినట్లుపయోగపడునట్లు నేను చూచెదను.

సైన్యములో చేరలేనివారు, హెచ్చుసానుభూతిగలవారు, ఏపరిశ్రమలోను పాల్గొనలేని వారు మిత్రమండలికి విజయమునాశించుచు సుహృద్భావమును వెల్లడించు వారెందరోగలరు. వారు తమకు సాధ్యమైనట్లుగ యథోచితముగ సాయముచేయ గోరుచున్నాను.

నీలివార్తల నిర్మూలించండి

ప్రజలలో భయమును పురికొల్పు జర్మను ప్రచండశక్తి ప్రభావములకథలు నీలివార్తల వ్యాపింపకుండ అరికట్టి జర్మను అసత్యఅమానుషుల ప్రచారమును ఖండించుటకు వారు అన్ని విధముల తోడ్పడదగును. జర్మనులకు ప్రపంచము నంతను కొద్దిపాటి దళములతో తుడిచిపెట్టుటకు యుద్ధములు విచిత్రతక్కువగలవనియు, 500 మైళ్లదూరమున వున్నవస్తువునుగూడ ప్రేల్చివేయు తుపాకులుగలవని చెప్పుకథలు నేను వింటిని (నవ్వు) చదువుకొన్న వారాకథలు నమ్మక పోవచ్చును గాని చదువురానివారు వేలకొలది నమ్మవచ్చును.

ప్రతి స్త్రీ, పురుషుడు, బిడ్డయేగూడా జర్మను అసత్యప్రచారమునుత్రోసివేయుతోడ్పడవచ్చును. జర్మను వైర్లెసుపై వచ్చువార్తలన్నియు అసత్యములు. ఎవరిస్వాభిప్రాయము లెట్టివైనను విజయముచేకూరునట్లు ఈ యుద్ధమునందు పోరాడవలెనని మనపెల్లరితోను చెప్పవలెను. నాజీతత్వము తిరిగితలఎత్తకుండ భారత బ్రిటను దేశములకు పరిపూర్ణ విజయము చేకూరునట్లు చూడవలెను. (హర్షము)

ధనసహాయము

బహుశః ఈయుద్ధము చాలకాలము సాగవచ్చును. జర్మనీని ఓడించుటకు బ్రిటనుకు సామ్రాజ్యమునకు తగిన ఆయుధసామగ్రులు, టాంకులు, విమానములు ఇతర ఆయుధము ఎన్నియో తగినన్ని గావలెను. ఇందులకు ద్రవ్య మవసరము. యుద్ధసమయములలో వ్యక్తిగత కష్టము లెన్నియో యుండును. పన్నులు హెచ్చింపకతప్పదు. రేపు స్థితి ఎట్లుండునో యని ప్రజలు ధనమును దాచుకొనువారుందురు. తాము దాచుకొన్న ధనమునంతయు వెచ్చింపక నిష్టపడ పోవచ్చును. ఈయుద్ధమునందు విజయము చేకూరనిచో ఆకూడబెట్టిన ధనమునంతయు నెందులకు? అప్పుడు ధనము ఎంతయున్నదను ప్రసంగమే యుండదు. నేను హాలండు, బెల్జియం, ఫ్రాన్సుదేశములన్నంటుల భారతదేశము, బ్రిటనుగూడా బానిసదేశములుగా గలవు ఈవిషయమునందు మనకు ప్రత్యక్షదృష్టి పనికిరాదు. మనకు ఆయుధములు మందుగుండు సామానులు మనదేశరక్షణకేగాక జర్మను దౌర్జన్యము నరికట్టుటకుకూడా కావలెను. పెద్దలైనను, చిన్నలైనను పేదయైనను భాగ్యవంతుడైనను యుద్ధ ప్రయత్నమునకు యథాశక్తిని సాయము చేయవలెను.

యథాశక్తిని సహాయం చెయ్యండి

నేను యుద్ధరాష్ట్ర ఏర్పరచిన కొలదిదినముల లోనే అద్భుతముగ ప్రజలు నాపిన్నపకు స్పందించిరి. అన్ని తరగతులవారు తృణమోణమో తమకు తోచినది ఇచ్చుచున్నారు. ఇందు స్వప్నము అప్పుడు అనుదినము. ఇందు నిరాశపడువ్రతి అజ్ఞాయుతత్ప్రయోజనమునకే వినియోగింపబడును. ఇందు ఏ యితర ఖర్చులకు ఒకపైసయు వినియోగింపము. ఆవసూలుఖర్చులు మొదలగునవి మద్రాసుప్రభుత్వమే భరించును. భారతరక్షణకు, భారతసేవకు, భారతవిమానదళమునకు మొదలగు ప్రత్యేకప్రయోజనములకు ఫలానిమొత్తమని ఏర్పరచి దేని కిచ్చినది దానికేవినియోగింతుము, లేక బ్రిటిషు రక్షణకు అనగా భారత బ్రిటిషు రక్షణలకు అవిభాజ్య సంబంధము గావున అందులకైన ఉపయోగింతము. ఆయుధములకు ధనమివ్వ సంకోచమున్నవారు రెడ్ క్రాసు సేవకు, ఆంబులెన్సు దళ సేవకు విరాళము లివ్వవచ్చును.

ప్రభుత్వోద్యోగుల ఆదర్శము

ఇతరులకు ఆదర్శకులుగ నుండుటకైనను వచ్చే ఆరునెలల వరకు నెలకు రూ 100 పైజీతములు తీసుకొనువారందరూ నెల కొకదిన జీతమును యుద్ధనిధికి ఇచ్చుటకు నిర్ణయించి చక్కని ఆదర్శము చూపించినవారైరి. ఇందు నిర్బంధ మెంతమాత్రమును లేదు. దేశములో చాలమంది ఈ ఆదర్శమును ముందిడికొని సహాయసంపత్తుల గావించెదరని తలంతును. (కరతాళధ్వనులు)

యుద్ధనిధిలో ఇచ్చువిరాళములు ఫలానిదానికని ఏర్పరుపనివి కొన్ని యున్నవి. అట్టి ఆ నిర్ణయ ధనమంతయు భారత విమాన దళాభివృద్ధికి ప్రత్యేకించుటకు రాష్ట్రీయ యుద్ధ సంఘము వారు నిశ్చయించిరి. అత్యంత పలవత్తరమును, విస్తరము నైన విమానదళము గల దేశమే చివరకు విజయము పొందునని ఈ యుద్ధమువలన మనం నేర్చుకొనవలసిన ఒక గుణపాఠమై యున్నది.

భారతదేశముపై దాడి

నేను ఆందోళన పెట్టెవాడనుగాను. భయమును వ్యాప్తి చెందించుట నాపని గాదు. భారతదేశముపై వెంటనే దాడి రానున్నదని నేను తలంపను. కాని భారత భవిష్యత్తు బ్రిటను విజయముపై నాధారపడియున్నదని తిరిగి తెలుపుచున్నాను. అట్టితరి మనవిభేదముల చంపుకొని యుద్ధయత్నములకు ఐకమత్యముతో పనిచేయలేమా? మనమట్లుచేయనిచో మనకు బహుశః నాయకత్వమున్నచో, యుద్ధఫలితముతో మనకు సంబంధములేదని తలచుచో మనపని హుళక్కే. ప్రపంచములో జర్మను ప్రాబల్యము పెచ్చుపెరుగుచో మనప్రాణముల కట్టివిపత్తు రానున్నదో నేను చెప్పలేను.

నేను ఆధునిక సంగ్రామమును సూచితిని. అందుచేతనే నేను ఛాంబర్లేనుగారిని హెచ్చుగ బలపరచుచుంటిని. హిట్లరుతో బేరము ఇకసాగదని మాకు తెలిసినపుడు, జర్మను కపటచర్యలు, క్రూరత్వము, పంచమపంక్తిచర్యలు, అన్నియు మాకు తెలియును. ప్రజలనుహృద్భావముచేతనూ సంతత వ్యతిరేకప్రచారముచేతనూ అట్టిదంతయు అరికట్టవలసియున్నది.

నాజీతత్వమును నాశనముచెయ్యవలెను

జర్మనుయంత్రముల మనము ఇచ్చుట నాశనముచేయలేము. అందువలన మెడిటరేరియన్ మొదలగుప్రాంతమున ఆపనిని బ్రిటిష్మోధులే నెరవేర్చి శత్రువునోడింప తగిన సాధనసంపత్తుల మనము చేకూర్చవలెను. హిట్లరిజమును నాజీజనను తుదముట్టింప పోరుచున్నాము గాన ఆప్రజలతో గాదని తలచునా రిచ్చుటను ఇతరచోట్లను లేకపోలేదు. 1914 లో గూడా ఇదే చెప్పబడెను. అదివరకు ఒకపక్కెయిజరతోనేనియు మరియొకతూరి బిస్మార్కుతోనేనియు, ఇంకొకసారి ఫ్రెడరికుతో పోరుచున్నామనియు జెనుకచెప్పియుంటిని. జర్మను జాతిలో విజ్ఞానము, దయదాక్షిణ్యములు వున్నవి. కాని అధికారవాంఛకు, శక్తిప్రాబల్యమున తమ ఆధిక్యమును చాటువారి కుబలాలుమెక్కడు. అందులకు జర్మను యంత్ర బలమును నాశన మొనరించుచో అట్టి మానసిక భావములు గూడా తుదముట్టింపగలము అది సాధ్యము అట్లు చేయగలము గ్రేటుబ్రిటను సామ్రాజ్యము చివర వరకు పోరి జర్మను దురంతములను అంతమొందించి, ప్రపంచమునందు శాంతి సౌఖ్యములస్థాపించగలవు (దీర్ఘకరతాళధ్వనులు దీర్ఘహర్షము)

సర్ మహమ్మద్ ఉస్మాన్ గారు

బ్రిటిషు సామ్రాజ్యమునందలి యావత్తు అంగబలము, అర్థబలము ఈ యుద్ధములో బ్రిటనుకు చేకూరు నటువంటి ఎంతమాత్రము సందేహము లేదు భారతదేశము ఈ సందర్భమున తన అశంతిని రాజభక్తిని వెల్లడించ గలదు. ఈ దేశములో చాలమంది సైన్యమునందు చేరుటకును, ధనసహాయ మొనర్చుటకును సిద్ధముగ నున్నారు. అట్టివారు యుద్ధపత్రముల కూనవచ్చును. గత యుద్ధములో ముస్లింలు డబ్బు ఇచ్చుటకు వడ్డీ పుచ్చుకొనుటకు సంకోచపడిరి గాని అట్టి సంకోచములు లేకుండుటకు గాను ఊరికి కొడబ్బు ఇచ్చువారికి వడ్డీ ఇవ్వకుండగనే డబ్బు తీసుకొందురు. ముస్లిము మత అభ్యంతరము లేక సహాయము చేయవచ్చును. ప్రపంచములో స్వతంత్ర స్వేచ్ఛావాయువులు పీల్చవలెనన్న పేద, భాగ్యవంతులభేదము లేకుండ ఎల్లరు సహాయము చేయవలెను.

సర్ కె. వి. రెడ్డినాయుడుగారు

మద్రాసు సేనల సేవకు అనుపమ ప్రశంస తెలిపి అనవసరముగ అదివరకున్న కళంకమును నేను వర్నరుగారు బాపిరి. కాంగ్రెసు ముస్లింలీగులు సమాధానమునకు వచ్చి బ్రిటనుకు యుద్ధములో తోడ్పడవలసి యున్నది. విభేదములతో తగవులాడుకొనుట ప్రక్కఇల్లు అంటుకొనుచుండ ఇరతల ఇంటి అన్నదమ్ములు తగవులాడుకొనునున్నట్టున్నది. యుద్ధములో విజయమే లక్ష్యముగ నుంచుకొని మనము విభేదముల లెక్కజేయక ముందుకు పోవలెను బ్రిటను యుద్ధములో భారతదేశము సహాయముచేయుచో బ్రిటను భారతదేశపు కోర్కెను మన్నించక పోదు. బ్రిటిషువారు భారతీయులు యుద్ధరంగమున తమ రక్తమును ధారపోసి విజయ శ్రీనివరించి నాజీదురంతమును వదలించి, తమకుగల సంబంధముల మరింత గాఢ మొనర్చుకొనవలెను. బ్రిటను ఓడినను గెలిచినను మనకేమియు పోవునదీ వచ్చునదీ లేదని తలంచుట పొరపాటు. బ్రిటిషు కటాక్షపాలనక్రిందవుండబట్టియే 150 సం॥ నాటికైన మనకు రాష్ట్రీయస్వాతంత్ర్యమువచ్చినది. అందుచేతనే మనము సంపూర్ణ స్వాతంత్ర్యము అడుగుచున్నాము. ఎన్నితరములు అయినను పురుషార్థములు గడచినను జర్మనుపాలన వచ్చినచో భారతీయులకు స్వాతంత్ర్యముకూడు. ముక్తి అంతకన్నా లేదు. అందువల్ల నాజీతత్వమును తుదముట్టించుటకు భారతదేశము సిద్ధముగ నున్నది. మీరు మార్గము చూపించుటయే తరువాయి. (హర్షధ్వనులు)

డా॥ అరండేలుగారు

ప్రపంచ కురుక్షేత్రములో భారతదేశము ప్రమాదావస్థకు దున్నది. బ్రిటను నాశనమునచో భారతదేశము నాశనమయి శాంతి, సౌఖ్య, భాగ్యములు అంతమొందుననుచున్నారు. మహాత్ముడు ఇట్టితరి అహింసను తెలుపుచున్నాడు. అట్టి అభిప్రాయమును ఏ కొలదిమందియో గాని ఆమోదింపలేరు. ఆర్థ, అంగ, సర్వబలశక్తులు వికసించుటతో భారతదేశ ఆత్మబలము, పెంపొంది ఉన్నతస్థాన మలంకరించునని తలంచుచున్నాను.

జి. ఎ. నటేశన్ గారు

బ్రిటిష్ సామ్రాజ్యము మన మభిలషించు మహత్తర ఆదర్శములకే నిలబడియున్నది. విభేదములమరచి శత్రువు నోడించుటకు మనము బ్రిటనుకు తోడ్పడవలసి యున్నది.

ఇ. హెచ్. ఎం బవర్ గారు

ఆంగ్లో-ఇండియన్ తెగవారిలో సైన్యములో చేరువారి పేర్లు నాయొద్ద గలవు. మాతెగ బ్రిటిషు రక్షణకై ప్రాణముల ధారపోయును. యువకులు ఇందు హెచ్చుగ తోడ్పడగలరు. సేవ రక్షణ సంఘములలో చేరి రక్షణనీయగలరు.

స్త్రీలు, రెడ్ క్రాస్ మొదలగు సేవలో తోడ్పడగలరు.

కుమారరాజా ముత్తయ్యచెట్టియార్

మన యావచ్ఛక్తిని శత్రువు నోడించుటకు వినియోగింపవలసిన సమయమిది బ్రిటనుని మానవకోటి భగవంతుని చూచి మనవిని నెరవేర్పవలసియున్నది. అదియే తెలివితేటలతో చేయు పని. రాజకీయసమస్యలు యుద్ధప్రయత్నముతో ముడిపెట్టుట అసందర్భము. భారత భవిష్యత్తు గవర్నరుగారు వెనుక చెప్పినటుల వెల్లువిస్తారు చట్టములో గాక యుద్ధరంగమునందున్నది. ఇది ఎంతయు నిజము. యుద్ధమువలన ప్రజలు అనవసర భయము, చెంద నక్కరలేదు. గవర్నరుగారి విన్నపము ననుసరించి ప్రజలు తోడ్పడవలసి యున్నది.

ఆర్. డి. జీన్నట్ గారు జయము గలగవలెనని అనుకొను చుండవలెననియు మానవకోటి అభ్యుదయమునకు ధర్మరక్షణకు బ్రిటను తోడ్పడుచున్నది గావున విజయము గాంచగలదు.

గవర్నరుగారు అంత్యోపన్యాస మొసంగుచు ఐకమత్యముతో యుద్ధ యత్నములకు తోడ్పడమనియు విజయము సాధించుటే తమ లక్ష్యమనియు ప్రచారము ద్వారానూ, ధనసహాయము చేతను మనుష్య సహాయముచేతను అన్నివిధముల తోడ్పడి త్వరలో విజయము చేకూరుటకు కృషి చేయవలెనని.

మెర్ఫీ జి. ఎ. బాంబ్రిడ్జిగారి అభివందనములతో సభ ముగిసెను.

గవర్నరుగారి ప్రయాణము

రాత్రి బ్లూమౌంటెన్ ఎక్స్‌ప్రెస్‌లో గవర్నరుగారు ఊటకమండలం వెళ్లిరి.

శత్రువిమానముల నెదుర్కొనుట

లండను, జూలై 7:—

వాయువిమాన మంత్రి ఆర్గ్లువారును దేశరక్షణ మంత్రివర్గువారును కలసిచేసిన ప్రకటయందు యిట్లు జెప్పిరి:—

నిన్నరాత్రి శత్రువుల వాయువిమానములు ప్రాసుత్తరతీరాన చాలసార్లు దాడితీసెను. కాని అవి సైనికప్రాముఖ్య పదేశముల జేరకుండ నెదలగొట్టబడెను. తీరావడున్న ఒక గ్రామములో కొన్నిగుడిసెలకు నష్టముగల్గెను. కొద్దిమందికి దెబ్బలుతగిలెను. కొందరు చనిపోయిరి.

(రూటరు)

యుద్ధపరిస్థితుల సింహావలోకన

అపాయముతో కూడిన క్లిష్టసమయము

శత్రువు నెదుర్కొన బ్రిటనుప్రజలు సిద్ధముగ నుండవలెను

ఫ్రాన్సు పరాజయమునకు కారణము

మేజరు ఆట్లిగారి బ్రాడ్‌కాస్టు సందేశం

లండను, జూలై 6:—

నేటిదినము యుద్ధపరిస్థితులనరించి మేజరు ఆట్లిగారు బ్రాడ్‌కాస్టుద్వారా ఉపన్యసించుచు ఇట్లు చెప్పిరి:—

అపాయముతోకూడిన క్లిష్టసమయము ఆసన్నమగుచున్నది. మన సైనికులేగాక జాతియంతయు ఈసమయము నెదుర్కొన సిద్ధపడుచున్నది. మన శత్రువు క్రూరుడు. తన ఉద్దేశము సఫలపరచుకొనుటకు ఎట్టి కౌర్యమొనర్పుటకైనను వెనుదీయడు. తనకు అన్నివిధముల అనుకూలమైన సమయమునందే యుద్ధమారంభించును. ఈకాలం ఎప్పుడు వచ్చునో ఎవరును చెప్పజాలరు. కాని ఆకాలమునకు మనము సర్వసన్నాహములు గావించుకొని సిద్ధముగ నుండవలెను.

ఓరాను యుద్ధము

బ్రిటిషు నావిక శాఖవారు తమ యుద్ధనావలతో ఓరాను రేవు నందలి ఫ్రాన్సు యుద్ధనావల నెదిరించి స్వాధీనపరచుకొనవలసిన అవసరమేర్పడినందులకు విచారించుచున్నాను. ఇట్లొనర్పుట తప్పని పరిమయ్యెను. విషాదముతో నిండిన మనస్సుతో ప్రభుత్వమువారు ఫ్రాన్సునావలను యే విధముగనైనను స్వాధీన పరచుకొనవలయునని తీర్మానించుకొనిరి. ఇది బ్రిటను ప్రజలకే గాక ఫ్రాన్సుప్రజలకుకూడ క్షేమకరమగు నిర్ణయము ఫ్రాన్సుదేశము మరల స్వతంత్రరాజ్యముగ ఏర్పడవలయునని ఈ యుద్ధమున బ్రిటను విజయము గాంచవలెను. ఐరోపారాజ్యముల స్వాతంత్ర్యమును సంరక్షించుటకు ఒక్క బ్రిటను మాత్రమేమిగిలియున్నది. కావున ఐరోపారాజ్యముల స్వాతంత్ర్యము పునరుద్ధరించుటకు అవసరమగుచర్యతీసికొన బ్రిటను వెనుదీయకూడదు.

శత్రుదాడికి సిద్ధముగనుండుడు

త్వరలోనే శత్రువులదాడికి మనము సరిగా గలము. ఇందులకు మనము సిద్ధముగనుండవలెను. ధైర్యసాహసములతో బ్రిటనుసేనలు నావికులు వైమానికులు ప్రజలు శత్రువును ప్రతిఘటించి పోరాడి విజయము గాంచుదురని నాకు పూర్తి విశ్వాసమున్నది.

ఫ్రాన్సు పరాజయము

ఫ్రాన్సుదేశము జర్మనులదాడికి లొంగిపోయినది. కేవలము సైనికబలము వల్ల జర్మనికి ఈ విజయము కలిగినదని తలపకూడదు. కుట్రలు జరుపు విధానమున హిట్లరు కున్న పాండిత్యమే ఫ్రాన్సు పతనమునకు కారణమని చెప్పవచ్చును. ఫ్రాన్సులోని వివిధ రాజకీయ పక్షములకు గల విభేదములను వృద్ధిచేయ నాజీలు కుట్రలు పలిపిరి ఈ కుట్రలు ఫలించినవి. ఫ్రాన్సుదేశములో కమ్యూనిజము వ్యాపింప కుండనట్లు జర్మని ఆడ్డపడి ఫ్రాన్సును సంరక్షించుచున్నదని జరుపబడిన ప్రచారమునకు ఫ్రాన్సు ధనికులు లొంగిపోయిరి. ఫ్రాన్సు జాతియం దేర్పడిన విభేదములే ఫ్రాన్సు విచ్ఛిత్తునకు కారణమని చెప్పవలసి యున్నవి.

బ్రిటను ప్రజలకు హెచ్చరిక

బ్రిటనులో కూడ నాజీలు ఇట్టి ప్రచారమునే జరుపుచున్నారు. బ్రిటనులో సామాన్యప్రజలను అల్పసంఖ్యాకులగు ధనికులు కొల్లగొట్టుచున్నారని ప్రచారము చేయబడుచున్నది కాని నాజీ రాజ్యమున కార్మికులు అనుభవించుచున్న దుస్థితి బ్రిటను ప్రజలు గుర్తెరిగియుండుటచే, వీరజనుల నుద్ధరింప నాజీలు కంకణము గట్టుకొనియున్నారను ప్రచారమును విశ్వసించువారీదేశమునందుండరు. ప్రపంచమునందంతయు తమ ఆధిపత్యమును స్థాపింప నాజీలు సంకల్పించుకొనియున్నారు. నాజీల ఆధిపత్యము ఎంత క్రూరముగనుండునో అందరికి తెలిసియేయున్నది. ఇట్టి కుట్రలు ప్రచారము సలుపువారు నిజముగ దేశద్రోహులు. ప్రత్యక్షముగ ఇట్టికుట్ర సంస్థలలో చేరి పనిచేయు బ్రిటిష్ ప్రజలు యెక్కువమంది లేరనియే నా అభిప్రాయము. కాని కొంతమంది ప్రజలు దురుద్దేశము లేకున్నను తమ ప్రవర్తనమువల్ల శత్రువుల కుట్రలు ఫలించునట్లు తోడ్పడుచున్నారు. బ్రిటనుకు అపజయము కలుగవచ్చునని భయము ప్రకటించువారు ప్రజలలో ఆత్మవిశ్వాసమును క్షీణింపజేసి జర్మనుల ప్రచారమునకు జేయూత నొసంగుచున్నారు. కొందరు స్వాతంత్ర్యాదిర్మకులపట్ల నిరసన భావము ప్రకటించుచు ప్రజల నైతికబలమును క్షీణింపజేయుచున్నారు.

మధ్యయుగములో హన్నులు ఓడిపోయిన చలామ్పయుద్ధమునకు చరిత్రలో యెట్టి ప్రాధాన్యమున్నదో ఈ యుద్ధమునకు కూడ అట్టి ప్రాధాన్య మివ్వబడును. బ్రిటనులో జరుగగల యుద్ధమునమనము హిట్లరును ఓడగొట్టినచో ఐరోపాలోని అన్ని రాజ్యములు మరల తమ స్వాతంత్ర్యమును పొందగలవు.

బాల్టికులో మందుగనులు వేయుట

12 శత్రునావలు మునుగుట

(రూటరు)

లండను, జూలై 7:—

బాల్టికులోను, దానికి చుట్టును బ్రిటిషు బాంబర్లు మందుగనులను వేయుటవల్ల గొప్పఫలితములు కలిగినవని విమాన మంత్రివర్గ వార్తాసంఘము తెలుపుచున్నది. తూర్పున ఆఖరునున్న బాల్టికురేవులు మొదలు నార్వే ఉత్తరమువరకు భద్రముగా ప్రయాణంచేయు వీలులేదు. ప్రమాదము లేకుండ జర్మనులు వీలగు జలస్థానముగాని, నదీముఖముగాని, రేవుగాని లేదు. శత్రువుకు కొందిన ఉత్తర సముద్రరేవులు, నదీముఖములు పోర్టుగుల సరించికూడ బ్రిటిషుబాంబరు విమానములు, నౌకాదళమునకు చెందిన విమానములోస్తావిమానములు శ్రద్ధతీసుకొన్నవి. అందువల్ల, శత్రువుకు గొప్ప నౌకానష్టము కలిగినది. రాకపోకలు తిబ్బిబ్బులైనవి.

అనేక మందుగనుల ప్రాంతములు తియారైనవి. వాటిలో రెంటియందు శత్రునావలు కనీసము 12 మునిగినవి. యింకా అనేకములకు నష్టము కలిగినది. ఒక ప్రాంతములో మాత్రమే 86 ఘంటలలో 5 నావలు మునుచబడినవి. కనీసం ఒక జర్మను యుద్ధనౌకయైనా చెడిపోయిన దని నమ్మకమైనవార్త వచ్చినది. జర్మనులు మందుగనులను తీసికపోసినవెంటనే, తిరిగి అవి నాటబడుచున్నవి.

మాల్టాపై రెండువిమానదాడులు

బాంబులు పట్టిపాలములలోపడుట

మాల్టా, జూలై 6:—

శనివారంనాడు మాల్టాపై రెండు విమానదాడులు జరిగినవి. మొదటిది ఉదయం 9 గంటలకు జరిగినది. దూరాన ఫిరంగి గుండ్ల మ్రోత వినబడినది. రెండవదాడి మధ్యాహ్నము 3 ఘంటలకు జరిగినది. అనేక శత్రువిమానములు బాంబులను వేసినవి. అందులో ఎక్కువభాగము పట్టి పొలములలో పడినవని చూచినవారొకరు చెప్పినారు.

జిబ్రాల్టరుపై విమానము

నష్టమేమీ కలుగలేదు

జిబ్రాల్టరు, జూలై 6:—

ఇవాళఉదయం సర్తు తెలియని 25 విమానము కొండమీద చాలాఎత్తున ఎగురుచుండినట్లు చూచి, విమానధ్వంసక ఫిరంగులు గుండ్లను ప్రేల్చినవి విమానదాడి హెచ్చరికపుంగాలు మ్రోగింపబడినవి. జననష్టముగాని, వస్తునష్టముగాని కలిగిన వార్తరాలేదు.

ఆఫ్రికాలో శత్రుస్థానములపై విమాన దాడి

నూనె ఉగ్రాణము తగులబడుట

(రూటరు)

కెయిరో, జూలై 6:—

బ్రిటిషు విమానదళ వార్తాప్రకటన ఇట్లు తెలుపుచున్నది:—

నిన్న బ్లెన్హీం బాంబర్లు లిబియాలోని యెల్ఘబ్బీపై కొంత ఫలవంతముగా బాంబులువేసినవి. చెదరియుండిన విమానములకొములో బాంబులు ప్రేలినవి. మన విమానములన్నీ తిరిగివచ్చినవి.

బార్డియాపమీపమున సైనికులు, మోటార్లు నిలచియుండిన పెద్దశిబిరముపైకూడ బాంబులను వేసినవి. చాలానష్టము కలిగించినవి. మనవన్నము కొద్దిగానే నుండెను.

దక్షిణాఫ్రికా విమానదళమునకు చెందిన విమానములు ఇటలీవారి తూర్పు ఆఫ్రికాలోని లగ్ ఫెరాండీ విమానాశ్రయముపై దాడితీసి, హాంగర్లపైనను, విమానములపైనను, బాంబులువేసినవి. నూనె ఉగ్రాణము ఒకటి తగులబడినది. కొన్ని బాంబులు ఒక భవనముపై పడినవి. అది బూడిదకాను కాబోలు. మా విమానములు అన్నీ క్షేమంగా తిరిగివచ్చినవి"

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 5 & 7, Thambu Chetty St., Madras.